ఈనాడు
కృష్ణా
బుధవారం 23 ఆగస్టు 2017 16 పేజీలు

చెరువు నిండదు.. చేను తడవదు..


బెండతోట

పశ్చిమ కృష్ణా.. పూర్తిగా వర్షాధారంపై ఆధారపడి పంటలు పండించే ప్రాంతం.. చెరువులు నిండితేనే సేద్యం సాగే వైనం.. వాగులు పొంగితేనే నీరు వచ్చే దైన్యం.. వర్షం కురుస్తుందా.. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నీరు వస్తుందా? అన్న ఎదురుచూపులతో సాగుకు ఉపక్రమించేవారే అధికం. తెలంగాణ-ఆంధ్ర మధ్య వదలని జల వివాదం.. ప్రాజెక్టు పైభాగాన కాస్త కనికరిస్తే కింద ఉన్న కాలువలకు నీరొచ్చేది.. లేకుంటే అటు సాగు.. ఇటు తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న దుస్థితి నెలకొంది.

- పశ్చిమకృష్ణాలో నీటి ఇక్కట్లు
- ప్రాజెక్టుల్లో తగ్గిన నీటి నిల్వలు

పశ్చిమకృష్ణా(తిరువూరు), న్యూస్‌టుడే

ఖరీఫ్‌లో భాగంగా ఈ ఏడాది పశ్చిమకృష్ణా పరిధిలోని నూజివీడు, తిరువూరు, గన్నవరం, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో 1.21 లక్షల హెక్టార్లలో మెట్ట, మాగాణి పంటలు సాగు చేశారు. ముందస్తు వర్షాలతో కేవలం నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో 2.10 లక్షల ఎకరాల్లో పంటల సాగుకు నోచుకుంది. పెసర కోత పనులు పూర్తి చేస్తుండగా, మినుము కాయ దశలో ఉంది. కంది, పత్తి, మొక్కజొన్న, వేరుసెనగ, కూరగాయల పంటలు సాగులో ఉన్నాయి. వరి నాట్ల ప్రక్రియ 70 శాతం పూర్తయింది. దాదాపు పక్షం రోజుల పాటు వరుణుడు ముఖం చాటేయటంతో మెట్ట పంటలకు సాగునీటికి ఇబ్బందులు తలెత్తాయి. ఇటీవల కురిసిన వర్షాలతో జీవం పోసుకుంది. ప్రస్తుతం చెరువుల్లో ఉన్న నీరు మరో పదిహేను రోజుల పాటు మాత్రమే సరిపోతుంది. ఈ లోపు ఆశించిన విధంగా వర్షాలు పడితే ఖరీఫ్ పంటల సాగుకు అవసరమైన సాగునీరు చేరటానికి వీలుంది. లేనిపక్షంలో సాగర్ జలాలు విడుదలపై ఆధారపడాల్సి ఉంటుంది.

అడుగంటిన చెరువులు

పీడబ్ల్యూడీ అధికారుల అంచనా మేరకు పశ్చిమకృష్ణా పరిధిలో మొత్తం 910 చెరువులకు కేవలం 120 మాత్రమే నీటితో కళకళలాడుతున్నాయి. 300 చెరువుల్లో సగం మాత్రమే నీరుండగా, 200 చెరువుల్లో నాలుగో వంతు మిగిలింది. మిగిలిన 290 చెరువులు పూర్తిగా అడుగంటి దర్శనమిస్తున్నాయి. మెట్టప్రాంతమైన పశ్చిమకృష్ణా రైతులు వర్షాధారంపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువలు, వాగులు, చెరువులు సాగునీటి వనరులుగా ఉన్నాయి. తొలకరిలో ముందస్తుగా కురిసిన వర్షాలతో చెరువుల్లోకి కొంత మేర చేరిన నీరు, వాగుల్లోని ప్రవాహాన్ని ఆసరా చేసుకొని మెట్ట, మాగాణి పంటలను సాగు చేశారు. ప్రస్తుతం వాగుల్లో నీటి ప్రవాహం ఉద్ధృతి తగ్గింది. పంటలకు సాగునీటి తడులు అందిస్తుండటంతో చెరువులు అడుగంటుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలు కొంత వరకు ఉపకరించినా చెరువుల్లోకి మాత్రం పూర్తిస్థాయిలో సాగునీరు చేరలేదు. ఖరీఫ్‌లో సాగు చేపట్టిన పంటల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. నానాటికి చెరువులు అడుగంటడంతో

(మిగతా 2వ పేజీలో)

ప్రాజెక్టుల్లో నీటిమట్టం
మంగళవారం నాటి వివరాలు

ప్రాజెక్టు	నీటిమట్టం సామర్థ్యం టీఎంసీల్లో	ప్రస్తుత నిల్వ
శ్రీశైలం	215.81	21.10
నాగార్జున సాగర్	312.05	15.62
పులిచింతల	45.77	3.71


సాగర్ కాలువ


బోసిపోయిన కట్లేరువాగు


సంకల్ప ప్రతిజ్ఞ చేయిస్తున్న జడ్పీ అధ్యక్షురాలు అనూరాధ

స్వచ్ఛ సమాజ నిర్మాణంలో మమేకమవుదాం

జడ్పీ అధ్యక్షురాలు గద్దె అనూరాధ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్వచ్ఛ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలంటూ జడ్పీ అధ్యక్షురాలు గద్దె అనూరాధ పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు మంగళవారం జడ్పీ సమావేశమందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని సందేశాన్ని జడ్పీ అధ్యక్షురాలు చదివి వినిపించారు. హాజరైన ఉద్యోగులు, సిబ్బందితో పేదరికం, అవినీతి లేని స్వచ్ఛ భారత్ నిర్మాణంలో వసుధైక కుటుంబంలా అంతా కలిసి ప్రజా అవసరాలు తీర్చేందుకు కృషి చేస్తామన్న సంకల్పంతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ విభజనానంతరం రాష్ట్రం తీవ్ర ఆర్థిక లోటు ఎదుర్కొంటున్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పింఛను ఐదు రెట్లు పెంపు చేసి ఉద్యోగుల జీతాల తరహాలో ప్రతి నెలా ఒకటో తేదీనే అందించేలా చర్యలు తీసుకోవడం ప్రశంసనీయమన్నారు. ప్రతి పేదవానికి వైద్యసేవలు చేరువ చేయాలన్న లక్ష్యంతో కోట్లాది రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా చేయడంతో పాటు విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఉద్యోగులు తమ వంతు ధర్మంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. జడ్పీటీసీ సభ్యులు లంకె నారాయణప్రసాద్, దాసరి పద్మజ్యోతి, డిప్యూటీ సీఈవో కృష్ణమోహన్, ఏవో సుబ్బారావు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిహారం మరిచారు..!

- అయిదేళ్లు గడిచినా అందని పరిహారం
- బకాయిలు రూ.26.92కోట్లు
- బుడమేరు నిర్వాసితుల పరిస్థితి


విజయవాడ నగరం నుంచి వెళ్లే బుడమేరు కాలువ ఇదే..!

ఈనాడు, విజయవాడ

భూసేకరణ జరిగి దాదాపు అయిదేళ్లు అయింది. వారిభూముల్లో పంటలు పండించుకొనే సౌకర్యం లేదు. పనులు జరిగాయి. గుత్తేదారులకు బిల్లుల చెల్లింపులు పూర్తయ్యాయి. పక్క గ్రామాల వారికి సంవత్సరాల కిందటే పరిహారం అందింది. కానీ వీరికి మాత్రం ఇంతవరకు అందలేదు. రేపు మాపు అంటూ కాలం గడిపారు. ఇదిగో అదిగో అంటూ వస్తున్నారు. అసలు విషయం ఏమిటో చెప్పరు. పరిహారం ఎందుకు ఇవ్వరో తేల్చరు. నిధులు కూడా మంజూరయ్యాయి. అధికారులు విచారణల పేరుతో

(మిగతా 2వ పేజీలో)



విజయవాడ ఘంటశాల సంగీత కళాశాల ఆవరణలో జరిగిన జానపద ఉత్సవాలు ఆహూతులను అలరించాయి. ఈ సందర్భంగా శైలశ్రీ బృందం చేసిన నృత్యమిది.

భరోసా కల్పించని ఉపాధి

- రెండు జిల్లాలో పేరుకుపోయిన బకాయిలు
- రూ. 43.87 కోట్ల మేర ఆగిన చెల్లింపులు
- రెండు నెలల నుంచి ఇబ్బంది పడుతున్న కూలీలు

❖ కృష్ణా జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరానికి ఉపాధి బడ్జెట్‌ను రూ. 308 కోట్లుగా ఖరారు చేశారు. ఇప్పటి వరకు వేతన భాగం కింద రూ. 85.98 కోట్లు వ్యయం చేశారు. గుంటూరు జిల్లాలో 2017-18 సంవత్సరానికి బడ్జెట్‌ను రూ. 350 కోట్లుగా నిర్ణయించారు. ఇప్పటి వరకు రూ. 118 కోట్లను ఖర్చు పెట్టారు. కేంద్ర ప్రభుత్వం గతంలో కూలీల వేతనాలకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్రానికి బదిలీ చేస్తుంది. అక్కడి నుంచి తిరిగి కూలీల ఖాతాలకు జమ అవుతుంది. గత ఆరు నెలల నుంచి ఎన్‌ఈఎఫ్‌ఎంఎస్ ద్వారా నేరుగా వారి ఖాతాలకే జమ చేస్తోంది. పని చేసినా జూన్ నుంచి ఇప్పటి వరకు చేసిన పనుల తాలూకు ఒక్క పైసా కూడా జమకాలేదు. కృష్ణాలో 50 వేల మందికి సంబంధించి రూ. 15.69 కోట్లు, గుంటూరులో 58 వేల మందికి చెందిన రూ. 28.18 కోట్ల మేరకు రావాల్సి ఉంది.

ఈనాడు - అమరావతి

కూలీలకు పని కల్పించడం ద్వారా వారిలో భరోసా నింపాల్సిన ఉపాధి హామీ పథకం లక్ష్యానికి దూరంగా జరుగుతోంది. ఎర్రటి ఎండలో కష్టపడి పనిచేసినా సకాలంలో చేతికి అందక రాజధానిలోని రెండు జిల్లాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రావాల్సిన బకాయిలు నెలల తరబడి పేరుకుపోతుండడంతో కూలీల బతుకులు భారమయ్యాయి. తాము ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో గత రెండు నెలలుగా కూలీలకు చెల్లింపులు ఆగిపోయాయి. దీని వల్ల మొత్తం రూ. 43.87 కోట్ల వరకు వేతనాలు చెల్లించాల్సి ఉంది. కేంద్రప్రభుత్వం వద్ద వేతనాలకు సంబంధించి ఇంకా తుది అనుమతి ఇవ్వలేదు. ఇప్పట వరకు చేసిన పనుల తాలూకు డబ్బులే రాకపోవడంతో ఎక్కువ మంది ఉపాధి పనులకు వచ్చేందుకు ఆసక్తి చూపడం లేదు. దీని వల్ల పనిదినాలు పడిపోయే ప్రమాదం ఉంది. చెరువు పూడికతీత పనులు, పంచాయతీ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, అనుసంధాన రహదారుల పనుల్లో ప్రతిష్ఠంభన నెలకొంది.

బకాయిలతో ఇక్కట్లు

రెండు జిల్లాలు పూర్తిగా వ్యవసాయ ఆధారిత మైన ప్రాంతాలు. అయినా గణనీయమైన సంఖ్యలో కూలీలు ఉపాధి హామీపైన ఆధారపడుతున్నారు. పథకం ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు కృష్ణాలో 6.06 లక్షలు, గుంటూరులో 7.80 లక్షల జాబ్‌కార్డులు ఇచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరం కృష్ణాలో 9,569, గుంటూరులో 14,471 కార్డులు జారీ చేశారు. కృష్ణాలో 2.07 లక్షల కుటుంబాలకు చెందిన 3.38 లక్షల మందికి, గుంటూరులో 2.80 లక్షల కుటుంబాలకు సంబంధించి 4.67 లక్షల మందికి ఉపాధి పనులు దొరికాయి. సగటు వేతనం రూ. 126.16 కాగా.. గుంటూరు జిల్లాలో రూ. 135.86 అందుతోంది. ❖ కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నం మండలంలో రూ. 1.11 కోట్లు, నాగాయలంక మండలంలో రూ. 71 లక్షలు, వత్సవాయిలో రూ. 43 లక్షలు, బంటుమిల్లిలో రూ. 53 లక్షలు, చాత్రాయిలో రూ. 49 లక్షలు, గన్నవరం మండలంలో రూ. 46 లక్షలు చొప్పున కూలీలకు అందాల్సి ఉంది. గుంటూరు జిల్లాలో ప్రధానంగా వినుకొండ మండలంలో రూ. 1.15 కోట్లు, నూజెండ్ల మండలంలో రూ. 1.10 కోట్లు, నాదెండ్లలో రూ. 91 లక్షలు, ఈపూరులో రూ. 95 లక్షలు, బాపట్లలో రూ. 82 లక్షలు చొప్పున బకాయిలు కూలీలకు అందలేదు. ❖ జనాభా నిష్పత్తి ప్రకారమే కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు నిధులు విడుదల చేస్తోంది. దీని ప్రకారం మనం.. 4 శాతం వాటా దక్కుతుంది. కానీ అన్ని పనులకు ఈ నిధులనే వాడుతుండడంతో ఈ వాటా అనూహ్యంగా 12 శాతానికి చేరింది. నిర్దేశిత నిష్పత్తికి మించి భారీగా నిధులు వాడుతుండడంతో అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ❖ సామాజిక తనిఖీని పక్కాగా నిర్వహిస్తున్నా పనులకు సంబంధించి వివిధ దస్త్రాల నిర్వహణ సక్రమంగా ఉండడం లేదు. వీటిపై ఉపాధి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ విషయం ఇటీవల కేంద్ర బృందం కర్నూలు జిల్లా పర్యటనలో వెల్లడైంది. గత పదేళ్లుగా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నారు. ఇది ప్రతిబంధకంగా మారింది. సాంకేతిక సహాయకుల కొరత కారణంగా.. ఉన్న వారిపై పనిఒత్తిడి బాగా పెరగడమే కారణం. ❖ కేంద్రం ఇటీవల కాలంలో పంచాయతీల బలోపేతంపై దృష్టి సారిస్తోంది. పనుల గుర్తింపు, నిధుల విడుదల, దస్త్రాల నిర్వహణ వీటికే ఉండాలని చెబుతోంది. మన వద్ద వ్యవస్థ మరోలా ఉంటోంది. పనుల కేటాయింపు, దస్త్రాల నిర్వహణ అంతా మండల కంప్యూటర్ కేంద్రాలలోనే జరుగుతుంది. పంచాయతీల ప్రమేయం తక్కువ. పైగా ఉపాధి పనులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక యంత్రాంగం లేదు. కేవలం పొరుగు సేవల సిబ్బందిపైనే ఆధారపడాల్సి వస్తోంది.



పది రోజుల్లో విడుదలయ్యే అవకాశం ఉంది

గత రెండు నెలలుగా కూలీలకు సంబంధించిన వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. కృష్ణా జిల్లాలో దాదాపు రూ. 15 కోట్లు పైగా ఇంకా చెల్లింపులు జరగాల్సి ఉంది. 50 వేలకు మందికిపైగా కూలీలకు చెందిన ఈ మొత్తం ఆగిపోయింది. కేంద్రప్రభుత్వం నిధులు విడుదల చేయాల్సి ఉంది. దీని కోసం ఇటీవల మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రిని కలిశారు. అధికారుల స్థాయిలోనూ చర్చలు సాగుతున్నాయి. మరో పది రోజుల్లో బకాయిల మొత్తం విడుదల అయ్యే అవకాశం ఉంది. కూలీలు ఆందోళన చెందాల్సిన పని లేదు. నేరుగా వారి ఖాతాలకే సొమ్ము జమ అవుతుంది.

- రాజగోపాల్, పీడీ, డ్వామా, కృష్ణా జిల్లా

చెరువు నిండదు.. చేను తడవదు..

(మొదటిపేజీ తరువాయి)

భూగర్భజలమట్టంపై ప్రభావం చూపించటం వల్ల చివరకు తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో పశ్చిమకృష్ణా పరిధిలోని చెరువులను సాగర్‌జలాలతో నింపాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.

వినతులిలా.. : విజయవాడలో మంగళవారం జరిగిన కృష్ణా నది నీటి యాజమాన్య సంస్థ ఆరో సర్వసభ్య సమావేశానికి బోర్డు ఛైర్మన్, సభ్య కార్యదర్శి సమీర్ చటర్జీ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్య కార్యదర్శులు ఎస్‌కే జోషి, శశిభూషణ్‌కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్‌లు ఎం.వెంకటేశ్వరరావు, మురళీధర్ హాజరై నీటి పంపకాల విషయమై చర్చించారు. ఈ నేపథ్యంలో అపెక్సు కమిటీ సభ్యుడు ఆళ్ల గోపాలకృష్ణ, సాగర్ కుడి, ఎడమ కాలువల ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్లు భుజంగరాయులు, యనమద్ది పుల్లయ్యచౌదరి, డీసీ ఛైర్మన్ కేశిబాబు, మాజీ సర్పంచి అత్తునూరు రంగారెడ్డి తదితరులు సమావేశానికి హాజరై ప్రస్తుతం పశ్చిమకృష్ణాలో నెలకున్న పరిస్థితిని వివరించారు. ఆంధ్రా పరిధిలోని జోన్-2 పర్యవేక్షణ తమకు అప్పగించటంతో పాటు మూడో జోన్ పరిధిలోని ఎడమ కాలువకు 2 శతకోటిఘనపుటడుగు(టీఎంసీ)లు, జోన్-2లో ఆంధ్రా పరిధిలోని కాలువకు 6 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాల దృష్ట్యా చెరువులు నింపుకొనేందుకు సాగర్ జలాలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేశారు. 2014 విభజన చట్టం మేరకు సాగునీటి పంపకాలు చేయాలని కోరారు.

సాగర్ జలాలు విడుదల చేసినా..?

ప్రస్తుతం నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీటి మట్టం 500.2 అడుగులు ఉంది. తాగునీటి అవసరాల దృష్ట్యా 480 అడుగుల వరకు తీసుకొనే వీలుంది. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కుడికాలువకు రెండు, మూడో జోన్ పరిధిలోని ఎడమ కాలువలకు నీటిని విడుదల చేయాలని కృష్ణానది నీటియాజమాన్య సంస్థకు విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు నుంచి 284 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తేనే సాగర్ జలాలు ఆంధ్రా సరిహద్దును పలకరిస్తాయి. అది కూడా ఎగువన వినియోగించకుండా ఉంటేనే దిగువకు నీరు వచ్చే అవకాశం ఉంది. కనీసం 10 టీఎంసీల నీటిని విడుదల చేసిన సందర్భాల్లో కూడా సరిహద్దు దాటి చుక్కనీరు కిందకు రాని పరిస్థితుల్లో 2 టీఎంసీల నీరు ఏ మూలకు సరిపోతుందనే ప్రశ్న తలెత్తుతోంది. ఒకవేళ తెలంగాణ, ఆంధ్రా పరిధిలోని జోన్-2కు 6 టీఎంసీలు విడుదల చేసిన కొంత వరకు ఇక్కడి చెరువులు నింపుకొనే అవకాశం ఉంది. ప్రాజెక్టులో నీటి మట్టం పూర్తిగా పడిపోయిన నేపథ్యంలో ఎంత వరకు నీటిని విడుదల చేస్తారనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణలో భారీ వర్షాలు పడితేనే ప్రాజెక్టుల్లోకి నీరు చేరే వీలుంది. పొరుగున ఉన్న తెలంగాణలో సైతం వర్షాలు పడితే పశ్చిమకృష్ణా పరిధిలోని వాగులు, చెరువుల్లోకి నీరు వచ్చే అవకాశం ఉంది.

ఒత్తిడి తీసుకువస్తాం..

జోన్-2, జోన్-3 కాలువలు రెండింటికి కలిపి 8 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కృష్ణానది నీటి యాజమాన్య సంస్థను కోరాం. విభజన చట్టం ప్రకారం నీటి పంపకాలు చేయాలని మా వాదనను సంస్థ ఎదుట వినిపించాం. ప్రస్తుతం నెలకున్న పరిస్థితిపై వినతి పత్రం అందజేశాం. సంస్థ నుంచి సానుకూల స్పందన లభించింది. ప్రస్తుతం చెరువులు అడుగంటిన నేపథ్యంలో వాటా ప్రకారం రావాల్సిన నీటిని విడుదల చేయటానికి మంత్రి ఉమా ద్వారా రాష్ట్ర ప్రభుత్వంతో తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాం. నీటి మట్టం పడిపోయినప్పటికీ తాగునీటి అవసరాల మేరకు వాడుకునేందుకు అనుమతి ఉంది. ఆ నీటినే విడుదల చేయాలని కోరాం.

- యనమద్ది పుల్లయ్యచౌదరి, నాగార్జున సాగర్ ప్రాజెక్టు పీసీ ఛైర్మన్

పరిహారం మరిచారు..!

(మొదటిపేజీ తరువాయి)

నాన్చుతున్నారు. మరోవైపు భూములు కోల్పోయిన అన్నదాతలు అప్పుల పాలవుతున్నారు. ఉపాధి కోల్పోయి పరిహారం రాక దీన స్థితిలో ఉన్నారు. కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి వేసారి. ఇక ఆందోళన బాట పడతామని హెచ్చరిస్తున్నారు. తాము భూములు ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి ఎంతో లబ్ధి చేకూరిందని అయినా తమ బాధలు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఆడపిల్లల పెళ్లిళ్లు చేయలేకపోతున్నామని కొందరు.. పెళ్లిళ్లు చేసి కట్నంగా ఇచ్చిన భూములు కోల్పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకటి కాదు.. రెండు కాదు.. దాదాపు 174 మంది రైతులకు రూ. 26.92కోట్ల పరిహారం అందకుండా అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ద్రవ్యోల్బణాన్ని, వడ్డీలను పరిగణలోకి తీసుకొంటే ప్రస్తుతం రెట్టింపు రావాల్సి ఉందని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆవేదన విజయవాడ నగరాన్ని వరదల ముంపు నుంచి కాపాడిన బుడమేరు మళ్లింపు కాలువకు భూములు ఇచ్చిన రైతులది కావడం విశేషం. సంవత్సరాలు గడిచినా బుడమేరు కాలువ ఆధునీకీకరణలో భూములు కోల్పోయిన రైతులకు మాత్రం పరిహారం అందడంలేదు.

ఇది నేపథ్యం..!

విజయవాడ నగరానికి బుడమేరు వాగు నుంచి పెద్ద ప్రమాదం పొంచి ఉండేది. వర్షాలు వస్తున్నాయంటే విజయవాడ మధ్య, పశ్చిమ ప్రాంతం గజగజలాడేది. బుడమేరు వాగు పొంగి కాలనీలను ముంచెత్తేది. అజిత్‌సింగ్ నగర్, జక్కంపూడి తదితర ప్రాంతాల నుంచి ఈ వాగు వెళుతుంది. అయితే విజయవాడ నగరాన్ని వరదల నుంచి కాపాడాలంటే బుడమేరు మళ్లింపు కాలువ తవ్వాలని నిర్ణయించారు. 2012లో దీనికి ప్రతిపాదనలు పంపారు. బుడమేరు వాగు మైలవరం ప్రాంతంలో కొండల ప్రాంతం నుంచి పుట్టింది. దాదాపు 37 కిలోమీటర్లు పైగా ప్రవహిస్తుంది. కొల్లేరు సరస్సులో కలుస్తుంది. కైకలూరు నియోజకవర్గంలోనూ ప్రవహిస్తుంది. అయితే పోలవరం కుడి కాలువ వచ్చిన తర్వాత కొంత భాగాన్ని దానిలో కలిపేశారు. వీటీపీఎస్‌కు నీటిని సరఫరా చేసేందుకు దీన్ని వినియోగించారు. ఇబ్రహీంపట్నం సమీపంలో ఇది కృష్ణాలో కలుస్తుంది. నగరంవైపు ఒక వాగు వస్తుంది. ఇది విజయవాడ గ్రామీణ మండలం గూడవల్లి గ్రామం మీదుగా ఉంగుటూరు, గన్నవరం, కంకిపాడు, నందివాడ, బాపులపాడు మండలాల మీదుగా కైకలూరు వైపు వెళుతుంది. దీన్ని దాదాపు 15వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉండే విధంగా కొత్తగా తవ్వారు. భూసేకరణ జరిపారు. నీటిపారుదల శాఖ దీనికి నిధులు మంజూరు చేసింది. అన్ని ప్రాంతాల వారికి భూసేకరణకు పరిహారం అందించారు. కానీ కొన్ని గ్రామాల వారికి పెండింగ్‌లో పెట్టారు. కారణం అవి డీఫారం పట్టాలు, చుక్కల భూములు వివాదస్పద భూములు ఉన్నాయని అభ్యంతరం చెప్పారు. కానీ వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సైన్‌మెంట్ భూములకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది. కానీ నందివాడ మండలం రైతులకు మాత్రం పరిహారం అందించలేదు.

గ్రామం	రైతులు	విస్తీర్ణం (ఎకరాల్లో)	పరిహారం (రూ.లలో)
పుట్టగుంట	67	82.80	6,73,91,667
ఒద్దుల మెరక	26	20.84	4,90,80,403
చీమర్తిపాడు	48	12.80	37,77,63,220
మొప్పర్రు	33	6.28	1,50,21,932
	174	127.82	26,92,61,222

రూ.26.92కోట్లు బకాయి..!

దాదాపు నాలుగు గ్రామాలకు చెందిన 174 మంది రైతులకు రూ. 26.92 కోట్లు పరిహారం చెల్లించాల్సి ఉంది. మొత్తం 127.82 ఎకరాలను పెండింగ్‌లో పెట్టారు. ఎకరాకు నాడు దాదాపు రూ. 20లక్షల వరకు నిర్ణయించారు. కొన్ని ప్రాంతాల్లో రూ. 22లక్షలకు పరిహారం ఇవ్వాలని నిర్ణయించారు. బుడమేరు ఆధునికీకరణ పనులకు మొదటి దశలో దాదాపు రూ. 110 కోట్లు మంజూరు చేశారు. తర్వాత రూ. 70 కోట్ల వరకు అందించారు. మొత్తం ఈ ప్రాజెక్టుకు రూ. 500 కోట్లు కేటాయించారు. నగరంలోనూ నగరపాలక సంస్థకు బుడమేరు ముంపు ప్రాంతాల అభివృద్ధికి రూ. 42 కోట్లు అందించారు. దీంతో సెంట్రల్ నియోజకవర్గం లోనూ పనులు చేస్తున్నారు. మూడు నియోజకవర్గాలకు ఈ నిధులు అందించారు. బుడమేరు ఆధునీకీకరణ పనులు అయిదు ప్యాకేజీలుగా టెండర్లు పిలిచారు. 2012లోనే పనులు అప్పగించారు. మూడు ప్యాకేజీల్లో జరగాల్సిన పనులు జరిగాయి. రెండు ప్యాకేజీల్లో జరగాల్సి ఉంది. పనులు పూర్తి చేసిన గుత్తేదారులకు బిల్లులు మంజూరు చేశారు. కానీ నందివాడ మండలం రైతులకు మాత్రం అందలేదు. బాపులపాడు, కంకిపాడు మండలం ఉప్పలూరు గ్రామం రైతులకు పరిహారం అందలేదు. నాడు డీఫారం పట్టాలు ఉన్న రైతులు పనులను అడ్డుకున్నారు. తమకు పట్టాభూములతో సమానంగా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాడు పనులు అడ్డుకోవడంతో పరిహారం చెల్లింపులు నిలిపివేశారు. నాటి నుంచి నేటి వరకు ఆగ్రామాలకు సంబంధించిన పరిహారం రైతులకు అందించలేదు.

ఆందోళనకు సిద్ధం..!

తమకురావాల్సిన పరిహారం కోసం రైతులు రెవెన్యూ, నీటిపారుదల శాఖ కార్యాలయాల చుట్టూ సంవత్సరాల తరబడి తిరిగారు. కానీ ప్రయోజనం లేకుండా పోయింది. రైతుల వివరాలను గత మార్చిలో చెల్లింపు, గణాంకాల కార్యాలయానికి పంపామని చెప్పారు. కానీ ఆర్థిక సంవత్సరం ముగియడంతో ఇంతవరకు రాలేదు. వాస్తవానికి భూసేకరణ చట్టం ప్రకారం రెవెన్యూ శాఖ సమీకరణ చేసి అప్పగించాలి. పరిహారం చెల్లించిన తర్వాత భూమి స్వాధీనం చేసుకోవాలి. తర్వాత పనులు ప్రారంభించాల్సి ఉంటుంది. కానీ విజయవాడ నగరానికి ముంపు పొంచి ఉందని ముందుగానే పనులు చేశారు. పరిహారం మాత్రం మరిచారు. దీనిపై ఆయా గ్రామాల రైతులు ఆందోళన చేయాలని నిర్ణయించుకున్నారు. బుడమేరు వల్ల ముంపు తగ్గి ప్రభుత్వానికి ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లింపుల భారం తగ్గిందని రైతులు విశ్లేషిస్తున్నారు. ధాన్యం దిగుబడులు పెరిగి మార్కెట్ సెస్ పెరిగింది. ప్రభుత్వానికి ఒక వైపు ఆదాయం పెరిగి తమకు మాత్రం పరిహారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని నిరసన వ్యక్తం చేస్తున్నారు. దశలవారీగా సమావేశాలు నిర్వహించి జాతీయ రహదారిదిగ్బంధం చేయాలని ఆయా గ్రామాల రైతులు నిర్ణయించారు.

నీటి పారుదల శాఖకు పంపాం..!

ఈ విషయమై జిల్లా కలెక్టరు బి.లక్ష్మీకాంతం 'ఈనాడు' సంప్రదించగా పరిహారం చెల్లింపులు ఎందుకు ఆగిపోయాయో తెలియదని చెప్పారు. దీనిపై గుడివాడ ఆర్డీఓతో సంప్రదించి రైతుల వివరాలతో నీటిపారుదల శాఖకుపంపామని చెప్పారు. త్వరలో నిధులు వస్తాయని వచ్చిన వెంటనే చెల్లింపులు జరుపుతామని వివరించారు. నీటిపారుదల శాఖ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లామని కలెక్టరు వివరించారు.

స్ఫూర్తిమంత వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలి

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని విజయాల బాటలో పయనించిన స్ఫూర్తివంతమైన వ్యక్తులను విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య డా.సుంకరి రామకృష్ణారావు అన్నారు. భావప్రసార నైపుణ్యంపై వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అతిథోపన్యాసం చేశారు. జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, దాన్ని సద్వినియోగం చేసుకున్న వారికి జీవితంలో స్థిరపడే క్రమంలో మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. భవిష్యత్తు ప్రణాళికలను ముందుగానే నిర్దేశించుకుని దానికనుగుణంగా ముందుకు సాగిన వారికి విజయాలు తప్పక వరిస్తాయని ఉద్ఘాటించారు. విద్యార్థుల అభీష్టం మేరకు ప్రతి వారం కళాశాలలో పర్సనాలిటీ డెవలప్‌మెంట్ అంశం మీద అతిథోపన్యాసాలు నిర్వహిస్తామని తెలిపారు. డీఎంఎస్ ఎస్వీహెచ్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ దైతా గోపాలకృష్ణశాస్త్రి విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, భావప్రసార నైపుణ్యాలు, సానుకూల దృక్పథం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాలలో మొక్కలు నాటారు. కేఆర్‌యూ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డా.వై.కె.సుందరకృష్ణ, కేఆర్‌యూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.కిరణ్‌కుమార్‌తోపాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంఎస్ఎస్వీహెచ్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ డీజీ శాస్త్రి, వేదికపై ఉపకులపతి ఆచార్య రామకృష్ణారావు, తదితరులు

యువతకు నైపుణ్యాభివృద్ధి సంస్థ శిక్షణ

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ ఏడాది ప్రాంగణ ఎంపికలకు ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ యువతను సిద్ధం చేస్తోంది. ఈ నెల 18 నుంచి జిల్లాలో శిక్షణ తరగతులు కళాశాలలవారీగా ప్రారంభమయ్యాయి. ఒక్కో కళాశాలలో రెండు రోజులపాటు నిపుణులతో శిక్షణ ఇవ్వనుంది. మొదటి, రెండో ఏడాది విద్యార్థులకు చెరోపూట చొప్పున, మరోరోజు డిగ్రీ చివరి ఏడాది విద్యార్థులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వనున్నారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్ని వివరించడంతోపాటు అర్థమెటిక్స్, రీజనింగ్, ఇంగ్లీషు భాష, భావప్రసార నైపుణ్యాలు, ఇంటర్వ్యూ నైపుణ్యాల్ని విద్యార్థులకు తెలియజేయనున్నారు.

పలుకంపెనీలతో ఒప్పందాలు

ఇప్పటికే ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ సాఫ్ట్‌వేర్ బహుళజాతి సంస్థలు టెక్ మహేంద్ర, ఇన్ఫోసిస్, క్యాప్‌జెమిని సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ఆ కంపెనీ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్ని తీర్చిదిద్దటానికి షెడ్యులు నిర్ణయించింది. ఆయా కంపెనీల ప్రాంగణ ఎంపికల పద్ధతుల్నిబట్టి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కంపెనీలు ఆక్టోబరు, నవంబరులో ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తుంటాయి. కనీస నైపుణ్యాలు ఉన్న యువతను తీసుకోవటానికి ఆసక్తి చూపుతున్నాయి.

సక్రమ నిర్వహణకు చర్యలు

జిల్లాలో ఏపీఎస్ఎస్‌డీసీకు 38 కళాశాలలు అనుబంధం అయ్యాయి. వీటిలో 30 కళాశాలలకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు మంజూరయ్యాయి. వీటికి అంచెలంచెలుగా సాంకేతిక పరికరాలు అందజేస్తున్నారు. మరో పక్క మనటీవీ ద్వారా డిగ్రీ విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నారు శిక్షణ పక్కాగా నిర్వహించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీఎస్ఎస్ డీసీ అసోసియేట్ మేనేజర్ అజేష్ తెలిపారు..

ఆరోగ్యకర జీవన విధానాన్ని అలవర్చుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న రేచల్ చటర్జీ

పటమట, న్యూస్‌టుడే: యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్‌పర్సన్ రేచల్ చటర్జీ అన్నారు. మారిస్ స్టెల్లా కళాశాలలోని రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో హెచ్ఐవీ-ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కువగా హెచ్ఐవీ/ఎయిడ్స్ కేసులు నమోదవుతున్నాయని చెప్పారు. 2015-16 గణాంకాలను బట్టి గుంటూరు జిల్లాలో అత్యధికంగా 3,781 హెచ్ఐవీ కేసులు, తూర్పు గోదావరి జిల్లాలో 3,538, కృష్ణా జిల్లాలో 2,693 కేసులు నమోదయ్యాయని చెప్పారు. యువత ఈ వ్యాధి కారకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వచ్ఛందంగా రక్తదానాలు చేయాలని, రెడ్‌క్రాస్ వారి సహకారంతో రోగులకు సేవలు అందించడంలో ముందుండాలని పేర్కొన్నారు. డాక్టర్ సమరం మాట్లాడుతూ హెచ్ఐవీ వ్యాధి యువతలో ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు హెచ్ఐవీ సోకడం వల్ల సంభవించే పరిణామాలు, వ్యాధి తీవ్రత, నివారణ చర్యలు తదితర అంశాలపై విద్యార్థినులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని సూచించారు. అనంతరం కళాశాల విద్యార్థినులకు డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఉచిత దంతపరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎకడమిక్ గైడెన్స్ ఆఫీసర్, సీసీఈ డాక్టర్ ఇళ్ల రవి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ రేఖ, రెడ్‌రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ నిత్య జీవప్రద, ఆర్ఆర్‌సీ సభ్యులు సుప్రియ, గ్లోరి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

యూజీసీ వేతనాలు అమలు చేయాలి

జేఏసీ ఆధ్వర్యంలో 'బ్లాక్ డే'



ఐకాస ఆధ్వర్యంలో ఎస్సారార్ కళాశాల ఎదుట బ్లాక్ డే పాటిస్తున్న అధ్యాపకులు

మాచవరం (సీతారాంపురం): కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా విశ్వవిద్యాలయం, కళాశాల అధ్యాపకులకు సవరించిన 2016 యూజీసీ వేతనాలను అమలు చేయాలని ఐకాస ఆధ్వర్యంలో మంగళవారం మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల ఎదుట అధ్యాపకులు నల్ల రిబ్బన్లు పెట్టుకొని 'బ్లాక్ డే' పాటించారు. ఈ సందర్భంగా ఆర్‌సీటీఏ రాష్ట్ర కార్యదర్శి కేవీనరసింహారావు మాట్లాడుతూ 2016 యూజీసీ వేతనాలను అమలు చేయడంలో ప్రభుత్వం అలసత్వం వీడాలన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దే అధ్యాపకులకు పే రివిజన్ ఇవ్వడానికి అలసత్వం చూపడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో ఆర్‌సీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.ఆంటోని, జీసీజీటీఏ రాష్ట్ర నాయకులు కె.భాస్కరరావు, సుశీలరావు, శోభారాణి, లైబ్రరీయన్స్ సంఘం నుంచి లుముంబ, బీసీహెచ్‌సంగీతరావు, బీఈరమేష్, రాష్ట్ర పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి గోపీచంద్, అతిథి అధ్యాపకుల సంఘం కార్యదర్శి కె.చంద్రశేఖరరావు, ఆర్‌సీటీఏ జిల్లాల కార్యదర్శి ఎల్.ఎస్.జనార్ధనరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బలీయమైన పార్టీగా భాజపా

జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి



సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా అధ్యక్షుడు

పెడన, న్యూస్‌టుడే: భాజపాను జిల్లాలో బలీయమైన పార్టీగా రూపుదిద్దేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి చెప్పారు. సోమవారం పార్టీనేత వాకా వాసుదేవరావు కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. భాజపాకు ప్రజల్లో ఆదరణ లభిస్తోందని, ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పథకాలపై పేద, మధ్య తరగతి ప్రజలు ఆకర్షితులవుతున్నారని అన్నారు. రానున్న కాలంలో భాజపాకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, పార్టీ నేతలు, కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జిగా వాకా వాసుదేవరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సెన్సార్ బోర్డు సభ్యురాలు భోగాది రమాదేవి, పిచ్చుక శంకర్, కట్టా జ్యోతీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

27న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి రాక

స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఏర్పాట్ల పరిశీలన

ఆత్కూరు(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం మంగళవారం ఉంగుటూరు మండలం ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్‌ను సందర్శించారు. ఈనెల 27 తేదీన ఇక్కడ నిర్వహించే వైద్య శిబిరాన్ని ప్రారంభించేందుకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లపై పరిశీలించారు. ఆడిటోరియంలో కుర్చీల ఏర్పాట్లు, ప్రోటోకాల్ ప్రకారం ప్రముఖులకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. శిబిరానికి దాదాపు 1,200 మంది హాజరవుతున్నారని, తాగునీటి వసతి కల్పించాలని ట్రస్ట్ నిర్వాహకులకు సూచించారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా చూడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీ-2 మార్కండేయులు, ఆర్డీవో సీహెచ్ రంగయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



నిర్వాహకులతో చర్చిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

వెళాంగిణి ప్రత్యేక రైళ్లలో బెర్తుల ఖాళీ

రైల్వేస్టేషన్ (విజయవాడ) న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వెళాంగిణి వెళ్లే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఏర్పాటు చేసి ప్రత్యేక రైళ్లలో బెర్తులు ఖాళీగా ఉన్నాయని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ✦ రైలు నెంబరు 07061 కాకినాడ పోర్ట్ నుంచి వెళాంగిణి వెళ్లే రైల్లో థర్డ్ ఏసీలో 41 బెర్తులు, స్లీపర్‌లో 127(సెప్టెంబరు 5వ తేదీ). ✦ రైలు నెంబరు 07413 వెళాంగిణి విజయవాడ ప్రత్యేక రైల్లో థర్డ్ ఏసీలో 75 బెర్తులు, స్లీపర్‌లో 689 బెర్తులు (సెప్టెంబరు 6వ తేదీ). ✦ రైలు నెంబరు 07412 విజయవాడ వెళాంగిణి ఎక్స్‌ప్రెస్‌లో థర్డ్ ఏసీలో 98 బెర్తులు, స్లీపర్‌లో 779 బెర్తులు (సెప్టెంబరు 8వ తేదీ). ✦ రైలు నెంబరు 07062 వెళాంగిణి కాకినాడ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌లో థర్డ్ ఏసీలో 39 బెర్తులు, స్లీపర్‌లో 162 బెర్తులు (సెప్టెంబరు 9వ తేదీ). ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.

దుర్గగుడి అభివృద్ధిపై కమిటీ

దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసిన పాలకమండలి ✦ ఈవో సమక్షంలో వివిధ అంశాలపై చర్చ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలకు విరుద్ధంగా జరుగుతున్న పనులు, సౌకర్యాల లేమి, అంతరాలయ టికెట్ ధర తగ్గింపు తదితర అంశాల గురించి మంగళవారం సచివాలయంలోని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి మన్మోహన్ సమక్షంలో ఈవో సూర్యకుమారి, పాలకమండలి ఛైర్మన్ గౌరంగబాబు, సభ్యులు వాడివేడిగా చర్చించారు. ఇటీవల ఛైర్మన్ గౌరంగబాబు, సభ్యులు అంతరాలయ దర్శనం టికెట్ ధరను రూ.300 నుంచి రూ.150లకు తగ్గించాలని జిల్లా మంత్రి దేవినేని సమక్షంలో ఈవో సూర్యకుమారిని కోరారు. మంత్రి కూడా సానుకూలంగా స్పందించిన విషయాన్ని పాలకమండలి సభ్యులు మన్మోహన్ దృష్టికి తీసుకువెళ్లారు. వాస్తుకు విరుద్ధంగా ఈశాన్యంలో ప్రసాదాల పోటు, నైరుతిలో కృత్రిమ జలపాతం ఏర్పాటు, దక్షిణం వైపు కాలిబాట, ఉత్తరం వైపున దేవస్థానం గేటు మూసివేత వంటి అంశాలపై దేవస్థానం ఆస్థాన జ్యోతిష్యులు పూజ్యం విశ్వనాథం ముఖ్యమంత్రి చంద్రబాబుకు లిఖిత పూర్వకంగా తెలియజేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. దేవస్థానం అధికారులు పాలకమండలి సభ్యులకు కనీస సమాచారం ఇవ్వడం లేదని, ప్రతిపాదనలు అధికారులు ఏకపక్షంగా చేయకుండా పాలక మండలితో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకుంటే భక్తుల మనోభావాలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు అవుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. రూ.150 కోట్లు విలువ చేసే సీవీరెడ్డి ఛారిటీస్ స్థలం నుంచి ఎటువంటి ఆదాయం దేవస్థానానికి లభించని విధంగా రూ.8 కోట్లు వెచ్చించి షెడ్లు వేస్తున్న విషయాన్ని కూడా చర్చించారు. గొల్లపూడిలో గోశాల నిర్మిస్తే భక్తులకు ప్రయోజనం ఉండదని, అక్కడ కాటేజీలు, డార్మెటరీలు నిర్మిస్తే భవిష్యత్తులో దేవస్థానానికి ఆదాయం, భక్తులకు సౌకర్యం సిద్ధిస్తాయని వివరించారు. రూ.కోట్లు విరాళాలు నిత్యాన్నదాన పథకానికి దాతలు ఇస్తుంటే అన్నప్రసాదంలో సాంబరు తొలగించడం, ఒక కూరకే పరిమితం చేయడం తగదని వివరించారు. ఈవోగా సూర్యకుమారి బాధ్యతలు స్వీకరించిన తరువాత అమ్మవారికి సారె సమర్పించడం, దసరా ఉత్సవాల్లో తిరుమల తరహాలో భక్తులతో ఊరేగింపు, పల్లకీ సేవ వంటి కార్యక్రమాలకు భక్తుల నుంచి మంచి ఆదరణ లభించిందని, అదేవిధంగా అంతరాలయ దర్శనం టికెట్ విషయంలో కూడా సానుకూలంగా స్పందిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని తెలియజేశారు. విషయాలన్నింటినీ సావధానంగా విన్న ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ అన్ని విభాగాల నుంచి ఒక్కో సభ్యుడిని ఎంపిక చేసి ఒక కమిటీ ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ సభ్యుల ఆమోదం మేరకు పనులు చేపట్టాలని సూచించారు. ఆయన సూచనకు అధికారులు, పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు సమాచారం.

మచిలీపట్నం

సినిమాలు

శ్రీనటరాజ్-**సింగం-3**
రేవతి-**గౌతమ్‌నంద**
మినీరేవతి-**నిన్నుకోరి**
శ్రీవినాయక్-**జయ జానకినాయక**
సిరికృష్ణ- **లై**
సిరివెంకట్- **ఫిదా**
వెంకటేశ్వర-**నేనేరాజు నేనేమంత్రి**
రాంశాంతి- **నక్షత్రం**
రామరాజు-**ఆనందోబ్రహ్మ**
బృందావన్- **దువ్వాడ జగన్నాథమ్**

104 సమాచారం

బందరు మండలంలోని గ్రామాల్లో మంగళవారం 104 వాహనం ద్వారా రోగులకు వైద్యసేవలు అందిస్తారు. ఆయా గ్రామాలకు చెందిన రోగులు వినియోగించుకోవాలని వైద్యులు కోరారు.

– న్యూస్‌టుడే, గొడుగుపేట

సందడి చేసి.. చిందేసి...

ఉత్సాహంగా పద్మావతి కళాశాల స్వాగతోత్సవం ★ స్నేహభావం పెంపొందించుకోవాలన్న వక్తలు



గణపతిబప్పా మోరియా అంటూ విద్యార్థినుల నృత్యం



సినీగీతానికి బృంద నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: సీనియర్లు, జూనియర్లు అనే తారతమ్యం లేకుండా ఒకరికొకరు స్నేహహస్తం అందించుకుంటూ ముందుకు సాగాలని హిందూ అనుబంధ కళాశాలల అధ్యక్షుడు డా.బి.ధన్వంతరీ ఆచార్య అన్నారు. స్థానిక శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో స్వాగతోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ధన్వంతరీ ఆచార్య మాట్లాడుతూ మహిళలు చదువులో వెనుకబడకుండా పురుషులతో సమానంగా దూసుకెళ్లాలనే ఉద్దేశంతో పద్మావతి మహిళా కళాశాల స్థాపనకు శ్రీకారం చుట్టారని తెలిపారు. మహిళలు విద్యావంతులైతే సమాజానికి చేకూరే లబ్ధి గురించి విద్యార్థినులకు వివరించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గోపాలకృష్ణశాస్త్రి మాట్లాడుతూ మహిళలు పీవీ సింధు, ఆమ్రపాలి, కిరణ్‌బేడి వంటి మహిళలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ అరుణప్రభ మాట్లాడుతూ సమాజంలో మహిళలు విద్యావంతురాలైతే సమాజం ప్రగతి పథంలో పయనించడమే కాకుండా తలసరి ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఎస్వీహెచ్ ఇంజినీరింగ్ కళాశాల డీన్, పద్మావతి కళాశాల పాలకవర్గ సభ్యుడు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులంతా చదువుతో పాటు విలువలకు ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. హరసు కోమలి, కుసుమకోమలి ప్రార్థనాగీతం ఆలపించారు.

ఉర్రూతలూగించిన సాంస్కృతిక కార్యక్రమాలు.. స్వాగతోత్సవంలో భాగంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉర్రూతలూగించాయి. సినీగీతాలు, దేశభక్తి గీతాలకు విద్యార్థినులు నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. మీలో ఎవరు కోటీశ్వరుడు, ఈతరం తరగతి గది అనే నాటికలు ఆహూతులను కడుపుబ్బా నవ్వించాయి. వైస్ ప్రిన్సిపల్ గురజాడ రాజరాజేశ్వరి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఇండియావాలే గీతానికి విద్యార్థినుల నృత్యభంగిమ

మట్టి ప్రతిమలనే వినియోగించండి



మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న అనూరాధ

గొడుగుపేట, న్యూస్‌టుడే: వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలనే వినియోగించాలని జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. ఏపీడబ్ల్యూజే సంఘ వజ్రోత్సవంలో భాగంగా మంగళవారం సంఘ నాయకుడు నంగెగడ్డ బాబు ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల విద్యార్థులకు మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని సంఘం సామాజిక బాధ్యతగా చేపడుతున్న సేవలను ప్రశంసించారు. పట్టణంలోని ఆయా పాఠశాలల విద్యార్థులకు మట్టి ప్రతిమలు పంపిణీ చేశారు. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'మట్టి వినాయకులనే వినియోగించండి'



మాట్లాడుతున్న సీఐ మూర్తి

భాస్కరపురం, న్యూస్‌టుడే: చవితి వేడుకల్లో మట్టి వినాయకులనే వినియోగించాలని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి సూచించినట్లు ఆర్డీవో సాయిబాబు తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన కార్యాలయంలో ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశమై నిబంధనలు తెలియజేశారు. ఎమ్మార్వో నారదముని, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు. సాయంత్రం పట్టణ పరిధిలోని పోలీస్ కల్యాణ మండపంలో పట్టణ, మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ ఏఎన్ఎన్ మూర్తి మాట్లాడుతూ మండపాల వివరాలను పోలీస్ స్టేషన్లో తెలపాలని నిర్వాహకులకు సూచించారు. మండపాల వద్ద స్పీకర్ల వినియోగం, ఊరేగింపు, నిమజ్జనానికి సంబంధించిన వివిధ సూచనలతో కూడిన కరపత్రాలను విడుదల చేశారు. ఎస్సైలు శ్రీనివాసు, మధుసూదనరావు, చిలకలపూడి ఎస్సై సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

తక్షణం పోర్టు రోడ్డు విస్తరణ పనులు చేపట్టండి

కోనేరుసెంటరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పోర్టు రోడ్డు విస్తరణ పనులను తక్షణం చేపట్టాలని మంత్రి కొల్లు రవీంద్ర మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి తన నివాసంలో మంగళవారం మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. పోర్టు రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. విస్తరణలో భాగంగా దుకాణాలు నష్టపోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపాలన్నారు. ప్రధాన కూడళ్లలో దిశానిర్దేశం చేసేలా నామఫలకాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రేవతి సెంటర్ వద్ద ఐలాండ్ సుందరీకరణతోపాటు బస్‌స్టాండు మీదగా జడ్పీ సెంటరు వరకూ ఫుట్‌పాత్ నిర్మించాల్సి ఉందన్నారు. నాటిన ప్రతి మొక్కకు గార్డు ఏర్పాటు చేయాలని చెప్పారు. మూడు స్తంభాల సెంటరు, బైపాస్, చిలకలపూడి నుంచి రైల్వే స్టేషన్ వరకూ రహదారి విస్తరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. కోనేరు సెంటరులోని మున్సిపల్ భవనాలకు మరమ్మతులు చేయించడంతోపాటు రంగులు వేయించాలన్నారు. అమృత్ పథకం 2వ దశ పనులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం హామీ పనులను కూడా తక్షణం ప్రారంభిచేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ మాట్లాడుతూ పట్టణ శివార్లలో రహదారులపై ఆర్చిలు నిర్మించే ఆలోచన ఉందన్నారు. పంపుల చెరువును ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, కమిషనర్ జస్వంతరావు, ఆర్అండ్‌బీ ఈఈ మురళీకృష్ణ, కౌన్సిలర్ బత్తిన దాస్, తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి కొల్లు, ఛైర్మన్ బాబాప్రసాద్

బోధన ఎలా ఉంది... భోజనం బావుందా..?

దేశాయిపేట (గొడుగుపేట), న్యూస్‌టుడే: బోధన ఎలా ఉంది.. భోజనం బావుందా అంటూ మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాదు విద్యార్థులను ఆరా తీశారు. మంగళవారం ఆయన స్థానిక మున్సిపల్ హైస్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు అందిస్తున్నందున వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి విద్యార్థులంతా బడిలోనే భోజనం చేసేలా చూడాలని కోరారు. హెచ్ఎం నీరజ తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారమే లక్ష్యం'

మంగినపూడి (పోర్టురోడ్డు), న్యూస్‌టుడే: రైతులు ఎదుర్కొంటున్న భూసంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడమే మీ ఇంటికే మీ భూమి లక్ష్యమని అసిస్టెంట్ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అనూరాధ అన్నారు. మంగినపూడిలో మీ ఇంటికే మీ భూమి గ్రామసభను మంగళవారం నిర్వహించారు. రైతులు ఇస్తున్న అర్జీలను పరిష్కరించే క్రమంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్లు తెలిపారు. రైతుల భూములు కోర్టులో ఉండటం, దస్తావేజులు సమర్పించకపోవడం వంటి కారణాలతో వచ్చినవి మినహా తక్కిన దరఖాస్తులన్నింటినీ పరిష్కరించినట్లు చెప్పారు. మొత్తం 11 అర్జీలు వచ్చాయి.

గుట్కా సమాచారంతో దాడులు

పెడన, న్యూస్‌టుడే: పెడన పట్టణంలో కొంతమంది వ్యాపారులు నిషేధిత గుట్కా విక్రయిస్తున్నారన్న సమాచారంతో మంగళవారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మచిలీపట్నం రూరల్ సీఐ నవీన్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో పలుప్రాంతాల్లోని బడ్డీ దుకాణాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఎలాంటి గుట్కాలు దొరకలేదు. సీఐ మాట్లాడుతూ గుట్కాలను విక్రయించటం చట్టరీత్యా నేరమని, ఎవరైనా పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎస్సై ఎ.గణేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

11 దరఖాస్తులు

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలం నందిగామ, దిరిశివెల్లిలో మంగళవారం అధికారులు మీ ఇంటికి మీభూమి నిర్వహించారు. మొత్తం 11 మంది రైతులు తమ భూమి రికార్డుల్లో తప్పుల సవరణకు దరఖాస్తు చేశారు.

చదరంగంలో విద్యార్థి ప్రతిభ

భాస్కరపురం, న్యూస్‌టుడే: బెజవాడ చెస్ అకాడమీ, జిల్లా చెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-11 చదరంగం పోటీల్లో పట్టణానికి చెందిన జె.శివరామకృష్ణ ప్రతిభ చాటాడు. భాష్యం పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న శివరామకృష్ణ 5 రౌండ్ల పోటీలో 4 రౌండ్లలో వరుసగా గెలుపొందినట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీహరి తెలిపారు. ప్రిన్సిపల్ ఎం.చంద్రశేఖర్, చెస్ అకాడమీ ప్రిన్సిపల్ శ్రీధర్ తదితరులు మంగళవారం విద్యార్థి శివరామకృష్ణను అభినందించారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న శివరామకృష్ణ

తనిఖీలు... అధికారులకు అక్షింతలు

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలం నందమూరు పంచాయతీలో మంగళవారం రాత్రి మచిలీపట్నం ఆర్డీవో పి.సాయిబాబు పల్లెనిద్ర చేశారు. గ్రామంలోని సహకార సంఘ కల్యాణ మంటపంలో ఇతర అధికారులతోపాటు ఆర్డీవో నిద్ర చేశారు. జడ్పీ ఇన్‌ఛార్జి సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణతోపాటు మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. రాత్రి 7 గంటల ప్రాంతంలో ఆ గ్రామంలోని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఆర్డీవో తనిఖీ చేశారు. జోరుగా వర్షం కురుస్తున్నప్పటికీ తనిఖీలు కొనసాగాయి. ముందుగా జడ్పీ హైస్కూలును సందర్శించి పరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తంచేశారు. మీ ఇంటిని కూడా ఇలానే ఉంచుతారా అంటూ ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించారు. వెంటనే పరిశుభ్రతకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలో భవన నిర్మాణం నిలిచిపోవటానికి కారణాలను తెలుసుకొని సంబంధిత అధికారులపై మండిపడ్డారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్ల నాణ్యతను పరిశీలించి అక్కడి రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆతర్వాత హౌసింగ్ శాఖ పనితీరుపై సమీక్షించారు. పురోగతిలో ఉన్న ఎన్టీఆర్ గృహాలు, ప్రస్తుత పరిస్థితిపై ఆశాఖ ఏఈని ప్రశ్నించారు. అనంతరం రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఉపాధి హామీ పథకం అమలు జరుగుతున్న తీరును సమీక్షించారు. మండల సమాఖ్య కార్యాలయానికి దాత స్థలాన్నిచ్చినా ఇప్పటి వరకు నిర్మాణాన్ని ప్రారంభించకపోవటాన్ని ప్రశ్నించారు. చివరిగా ఆ గ్రామంలోని బీసీ సంక్షేమ బాలుర (కళాశాల) వసతిగృహాన్ని తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. చివరిగా సహకార సంఘ కల్యాణ మంటపంలో 23 శాఖల అధికారులతో పథకాల అమలుపై సమీక్షించారు. తహసీల్దారు ఎంవీ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో కేఎస్ నారాయణ, సర్పంచి పరసా రాంబాబు, ఆర్ఐ కూనపరెడ్డి అనిల్‌తోపాటు డివిజనల్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. రాత్రి 11.30 గంటల ప్రాంతంలో అధికారులు నిద్రకు ఉపక్రమించారు.

మచిలీపట్నం

బహు భాషాకోవిదుడు ఆదిభట్ల

గొడుగుపేట, న్యూస్‌టుడే ఆదిభట్ల బహు భాషాకోవిదుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెలుగుభాషా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ఈడేపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో చేపడుతున్న ఆదిభట్ల నారాయణదాసు ఆరాధనోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ ముఖ్యవక్తగా పాల్గొన్నారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, ఉడత్తు కిషోర్, పైడిపాటి రామ్‌దేవ్ తదితరులు ఆదిభట్ల సేవలను కొనియాడారు. గుడిపూడి రాధికారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంగీత వాద్యకారులు కనకాచారి, ఎమ్‌డీ పెదబాబును సన్మానించారు. మడమల భాగవతార్ నర్తనశాల హరికథ ఆహూతులను ఆకట్టుకుంది. బండి వెంకటనాగలక్ష్మి, పి.వెంకటేశ్వరరావు, అప్పినేడి పోతురాజు, అనుమకొండ వెంకటేశ్వరరావు, మహాలక్ష్మి, దత్తాత్రేయశర్మ తదితరులు పాల్గొన్నారు.

15 మందికి కారుణ్య నియామక పత్రాలు



కారుణ్య నియామక పత్రాలు అందజేస్తున్న ఛైర్‌పర్సన్ అనూరాధ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్‌లో మంగళవారం జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ 15 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. సర్వీస్‌లో ఉండగా మరణించిన ఉద్యోగుల సంతానం, సంబంధికులకు కారుణ్య నియామక నిబంధన మేరకు నియామక పత్రాలు పంపిణీ చేశారు. వారికి జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఇచ్చి జిల్లాలోని వివిధ మండల పరిషత్ కార్యాలయాలతోపాటు జడ్పీ పాఠశాలలు, ఇంజినీరింగ్ విభాగాలకు కేటాయించారు. ఉద్యోగ విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ జిల్లా పరిషత్‌కు మంచిపేరు తీసుకురావాలని ఛైర్‌పర్సన్ అనూరాధ సూచించారు. డిప్యూటీ సీఈవో కృష్ణమోహన్, జడ్పీ ఏవో సుబ్బారావు, జడ్పీటీసీ సభ్యుడు లంకె నారాయణ ప్రసాద్, దిరిశం పద్మజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయించండి

పొట్లపాలెం (కోనేరు సెంటరు), న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ సూచించారు. బందరు మండల పరిధిలోని పొట్లపాలెం యూపీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎంఆర్ వాక్సినేషన్ శిబిరాన్ని ఆమె మంగళవారం సందర్శించి కొద్దిసేపు చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయసున్న వారికి తట్టు, పొంగు వ్యాధులు రాకుండా వ్యాక్సిన్ వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. ఏఎంసీ ఛైర్మన్ గోపు సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు లంకె నారాయణప్రసాద్, ఎంపీడీవో జి.వి.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పారా మెడికల్ శిక్షణ కొనసాగింపుపై హర్షం

భాస్కరపురం, న్యూస్‌టుడే: మండలాల్లోని ఆర్‌ఎంపీ, పీఎంపీలకు కమ్యూనిటీ పారా మెడికల్ శిక్షణ కొనసాగించేందుకు ఆమోదం లభించడంపై హర్షం వ్యక్తమవుతోంది. పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల టీఎం శెట్టి కార్యాలయంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు భవానీశంకర్ తదితరులు సమావేశమై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, వైద్యశాఖ మంత్రి కామినేని తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి, సభ్యులు శ్యామ్‌సుందర్, రామారావు, ఆయూబ్, త్రినాథ్, వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, కార్తీక్ పాల్గొన్నారు.

ఎల్‌ఎల్‌ఆర్ మేళాకు విశేష స్పందన

భాస్కరపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని రవాణా శాఖాధికారి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఎల్‌ఎల్‌ఆర్ మేళాకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని ఎంవీఐ సీతాపతి తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పిస్తున్నందున వాహన చోదకులు వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'వేతన సవరణ సిఫార్సులు అమలు చేయాలి'

భాస్కరపురం, న్యూస్‌టుడే: ఏడో కేంద్ర వేతన సవరణ సంఘ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలని పట్టణంలోని హిందూ కళాశాల అధ్యాపకులు మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆక్టా పిలుపు మేరకు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొన్నారు. జనవరి ఒకటి నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ వేతన సవరణ సిఫార్సులు అమలులోకి వచ్చినప్పటికీ విశ్వవిద్యాలయాలు, కళాశాలల అధ్యాపకుల వేతనాలు వర్తింపచేయడంలో జాప్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు బదరీ నారాయణ, శ్రీనివాసబాబు, దాస్, రాహుల్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి'



నిరసనలో పాల్గొన్న నాయకులు, ఉద్యోగులు

గొడుగుపేట, న్యూస్‌టుడే: తమ డిమాండ్ల పరిష్కారం కోసం డాక్ సేవక్‌లు చేపట్టిన సమ్మె మంగళవారం ఏడో రోజుకు చేరింది. సంఘ నాయకులు, ఉద్యోగులు కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి లక్ష్మీ టాకీస్ సెంటరులో నిరసన చేపట్టారు. వివిధ సంఘాల నాయకులు డి.సాల్మన్‌రాజు, చౌటపల్లి రవి, ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. డాక్‌సేవక్‌లను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతోపాటు డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ప్రకాష్, రమేష్, దుర్గాప్రసాదు, రామకృష్ణ, వినయ్‌సాయి, వినోద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

AUTOMOTIVE



BUSINESS SERVICES

BUSINESS OFFER

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరుకు మేమే కొంటాం. అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 98483 43452.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెII 20 వేలు పైగా ఆII, బై బ్యాక్ అగ్రిమెంట్. సై-ఇంజినీరింగ్ కంII, విజయవాడ. ✆ 88972 67259.

శ్రీ గాయిత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

EDUCATION

ప్రభాస్ కాలేజ్ VJA: Distance లో BA, B.Com, B.Sc, BBA, BHM, MA, M.Com, M.Sc, MHRM, MBA, MCA, BLiS, MLiS, UNIV. ఫీజు మాత్రమే. ఎగ్జామ్స్. Dec-2017 ✆ 2532525, 94418 02525.

COACHING CENTRES

Inter//Degree One Sitting Direct 10th B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. 81848 04474, 95738 86603.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HOME NEEDS

PEST CONTROL

సాయిబాలాజీ పెస్ట్‌కంట్రోల్ 20 సంII అనుభవంతో 6 సంII గ్యాII వాసనలేని, మరకలు పడని ISI కెమికల్స్. ★ అతితక్కువ ఖర్చుతో. ✆ 98668 92968, 89853 51383.

HEALTH CARE

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

PERSONAL CLASSIFIEDS

LOST

I am Pandraju Ramakumari D/o P. Chandra Sekhar Rao, D.No. 58-3-3, Atchamma St., Patamata, Vijayawada. I Lost my 10th Class Original Marks List at Patamata. Year Passing 1998, DOB: 10-6-1982. ✆ 91600 77201, 99855 04006.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గంIIలు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

బాలాజీ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గంII మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95051 41177, 99126 01177.

REAL ESTATE

L&T హైటెక్ సిటీ వెనుక 150, 285 చ.గ.ల్లో ఇండిపెండెంట్, డ్యూప్లెక్స్ హౌస్‌లు మరియు 36 లక్షలుకే 2 BHK ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్స్. బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. ✆ 88856 82299.

పటమట NSM స్కూల్‌కి అతిదగ్గర్లో ఫుల్లీ ఫర్నిష్డ్, 3 BHK ఫ్లాట్స్ మరియు 100 చ.గ.లు ప్లాట్లు అమ్మబడును. ✆ 74161 61515.

FLAT FOR SALE

35 లక్షలకే విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి అతి దగ్గరలో 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. NTR హౌసింగ్ సంప్ర: 92464 82022, 94401 20033, 73372 43565.

శ్రీనివాసానగర్, బ్యాంక్ కాలనీ, పరిటాల ఓంకార్ ఫంక్షన్‌హాల్ దగ్గర గృహప్రవేశానికి సిద్ధంగా గల 3 B/R ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 90002 57777, 70326 23777.

2 BHK Under Construction Flats and Commercial Space in Currencynagar are for Sale ✆ 91004 42647, 43.

ప్రసాదంపాడు St.Anns స్కూల్ దగ్గర గ్రౌండ్ ఫ్లోర్ 2 BHK 805 S.Ft. బైక్ పార్కింగ్‌తో గృహప్రవేశానికి సిద్ధం. కేవలం 28 లక్షలకే. ✆ 97054 14445.

4 BHK Flats for Sale. పూర్తి నాణ్యతా ప్రమాణాలతో బ్రాండెడ్ మెటీరియల్స్ వాడి అనుభవజ్ఞులైన సివిల్ ఇంజినీర్ల స్వంత నిర్మాణ సంస్థ అయిన "శ్రీ విఘ్నేశ్వర సివిల్ ప్రాజెక్ట్సు" వారి 8వ ప్రాజెక్టు "శ్రీనివాస గ్రాండ్ సిటీ" జైన్ కాలనీ ప్రక్కన, బైపాస్ "Y" జంక్షన్ దగ్గర, గొల్లపూడి, విజయవాడ నందు AP CRDA వారి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొంది గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్న 4 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. Gated Community - 1 Acre. 4 Blocks - Each Black 5 Flats 170 Sq.Yards site/1 Flat - Sri Krishna Mandir Club House with 4 Guest Rooms Sewage Treatment Plant - Softner for Water Bio Metric Security Fully Furnished Power Backup 75% Open area 4 Sides Ventilation - Terrace Garden - Kids Zone - Shuttle Court -2 Min. to NH9. www.svcprojects.in

HOUSE FOR SALE

41 లక్షలకే ఇండివిడ్యువల్ హౌస్‌లు & డూప్లెక్స్ హౌస్‌లు 80% లోన్ సౌIIతో ★ VJA సిటీ పరిధిలో ★ బందరు రోడ్డుకి దగ్గరగా అమ్మకం. ✆ 94926 74836.

120 చ.గ.లలో G+2 RCC 2 B/R బిల్డింగ్, SIHS Colony, 5th Cross, Q. No. 82, Vidyadharapuram, VJA-12. Cont: 98481 06118.

LAND FOR SALE

విజయవాడ ఈడుపుగల్లు డొంకరోడ్డులో గోల్డెన్ హౌసెస్ ఎదురు ఎకరం పొలం అమ్మకానికి కలదు. సతీష్: 99899 50787, 95535 59133.

నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో తక్కువ రేట్లలో భూములకై సంప్రదించండి. మరియు 5 AC నుండి 100 AC ఎకరాల వరకు ఫామ్ ల్యాండ్స్ డెవలప్ చేసి ఇవ్వబడును. సురభి డెవలపర్స్. సంII. S.చౌదరి. ✆ 85008 37009

PLOT FOR SALE

కృష్ణాజిల్లా, అమరావతికి దగ్గర, కంచికచర్ల సమీపములో చ.గ. 2000/- రూ. నుండి పూర్తి డవలప్‌మెంట్స్ ప్లాట్లు అమ్మకం. స్పాట్ Reg. ✆ 81431 13399.

ఉయ్యూరు దగ్గర CRDA ప్లాట్స్ చ.గ. 5,900/-, 80% బ్యాంక్‌లోన్. బందరురోడ్డుకి అతిచేరువలో, సిటీ బస్ రూట్, తక్షణం ఇళ్ళు కట్టుకొనుటకు ప్లాట్స్. 9 గ్రా. గోల్డ్, రి.జి. ఫ్రీ. ✆ 92907 29258.

Dokiparru Limited Plots in Develp. Venture. Beside Venkateswara Swami Temple, Nr. Machilipatnam. Rs.3500-4000 sqyd.✆ 9182408962.

ఫెర్రికి 13కిII, జి.కొండూరు కన్వర్షన్ కట్టిన 40 అII రోడ్ల వెంచర్‌లో 154 చIIగII - 300 చIIగII వరకు గుడ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్ అమ్మకం. గII 3600/- ✆ 88856 12341.

విజయవాడ – గుంటూరు మధ్య మంగళగిరి సమీపంలో Sunrise Projects. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు. AP CRDA, RERA నిబంధనలతో LEPL వారి సౌజన్యంతో. రఫీ. 99661 49858.

సింగ్‌నగర్ గ్యాస్ గోడౌన్ దగ్గరలో S/E కార్నర్ 619 చ.గ. ఖాళీస్థలం విడివిడిగా/మొత్తంగా అమ్మకానికి కలదు. ✆ 97054 67867, 98666 75492.

195.4 చ.గ. (26'x67'-6") తూర్పు ఫేసింగ్ గల స్థలము స్క్రూబ్రిడ్జి మరియు కనకదుర్గమ్మ వారధి మధ్య హైవేకు దగ్గరలో నెలకుదుటి వెంకటేశ్వరరావు వీధి, SBI ప్రక్కన, బాలాజీనగర్ నందు అమ్మకమునకు కలదు. ✆ 99490 95333.

LEASE / RENT

10,000 Sq.Ft. (ప్రత్యేక లిఫ్ట్ కలదు) విజయవాడ ఆటోనగర్, ఫేస్-3 నందు హాస్టల్స్, బ్యాక్ ఆఫీసులకు, కాల్‌సెంటర్లకు, బి.పి.ఓ. ఆఫీసులకు, కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు మొIIవాటికి అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. ✆ 92480 91122.

TO-LET

COMMERCIAL

మహానాడు 100 Ft రోడ్డు Opp SBI ఫ్లోర్‌కి 1400 S.Ft 2 ఫ్లోర్స్ కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 91646 69395.

BRTS రోడ్డు తూర్పు/ఉత్తరం ఫేసింగ్ సుమారు 1000 చ.అ.లు గోడౌన్స్, హాస్పటల్స్, ఆఫీసులు, కన్సల్టెన్సీలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 94403 47666.

VJA జోజినగర్ RTC వర్క్‌షాపు ఎదురురోడ్‌లో G+2 బిల్డింగ్స్-2 (9000 చIIఅII) విడివిడిగా / మొత్తంగా గోడౌన్/ ఆఫీస్‌లకు అద్దెకు ✆ 94404 93915.

JOBS

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా Male/Female మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ✆ 94907 89174, 91332 95777.

ప్రముఖ MNC సంస్థకు మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. Freshers also. email: poornimanikita@gmail.com ✆ 91217 04976.

హెల్పర్స్ (20-30 Y.) లేడీ క్లర్క్ కంప్యూటర్ నాలెడ్జి తప్పనిసరి. సంప్రII వి.యమ్.కె. ట్రేడర్స్, కోస్టు స్కూల్ దగ్గర, కె.యల్.రావు నగర్, విజయవాడ-1. ✆ 94906 89058.

సిరిభూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. మంచి జీతం+కమీషన్ మరియు ఏజెంట్లు కావలెను. ✆ :89995 55666, 90006 16677.

Wanted Jr. Lecturers in Phy; Chem; Bot; Zoo. & Wardens (M & F), Floor Incharges. Sanjeevi Medical Academy. ✆ 83090 10226, 98494 11354.

Wanted Marketing Executive for Mobile Accessories. Min. 0-2 yrs exp. Two Wheeler must. ✆ 96406 94444, 96406 92222.

Wanted Marketing Executives (Target Based), Tally, Accountent with 2Y Exp. Q: Degree. Vegaas Garments Pvt. Ltd, Nunna. ✆ 0866-2854755.

Home Based Offline Form Filling Data Entry Projects (Monthly Payments) Q: Any Degree, (Female) ✆ 81064 28630, 95538 91525.

Wanted Marketing Executives and Technicians to Work in Sunshine Solar System Pvt. Ltd, Vijayawada. ✆ 88866 38899, 98850 45455.

Wanted Lady Receptionist to work 10 AM - 7 PM. Inter, Age: below 35yrs. Vignan Academy, Siddahrtha Women's College Rd., Labbipet. ✆ 88978 86026.

Wanted Field/Marketing Executives for Bank Loans, Q:10th, Inter, Degree. Contact with your Resume. Cell: 96429 55788.

ప్రముఖ సెక్యూరిటీ సంస్థకు సెక్యూరిటీలో అనుభవము కల్గిన ఫీల్డు ఆఫీసర్ కావలెను. ✆ 94944 59109, 94412 00297.

Wanted Lady Teachers 6th-10th, Social & English ★ ఆయాలు కావలెను. Ideal English Medium School, Ramanatham Street, Kasturibaipet, VJA-10 ✆ 0866-6615151.

విజయవాడలో ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు గార్డ్స్, సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ ఆఫీసర్స్, Ex. సర్వీస్‌మెన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 83743 79642, 88868 26666.

బ్యాంకు అనుబంధ సంస్థలో పనిII డేటా ఎంట్రీ అII 10K, సాఫ్ట్‌వేర్ కం.లో H.R Fre./ Exp. 10 to 20K., ఫ్రంట్ ఆఫీస్ - 12K, S/W డెవలపర్స్ M.C.A, B.Tech (All) - 15K, అకౌంటెంట్స్ - 20K, హౌస్ కీపింగ్, సూIIవైII ✆ 95058 38531.

ప్రముఖ ఆర్కిటెక్ ఆఫీసులో పనిచేయుటకు B.Tech Civil చదివి Auto CAD సివిల్ తెలిసిన, అనుభవం ఉన్నా/ లేని అభ్యర్థులు కావలెను. సంప్రదించండి. ✆ 93973 41745.

హైస్కూల్‌రోడ్ R.R గార్డెన్స్ విఘ్నేశ్వర హైట్స్‌లోని Male గార్మెంట్ షోరూం నందు పనిచేయుటకు (M) స్టాఫ్ కావలెను. జీతం: 8000/- ✆ 88015 30530.

ప్రముఖ సంస్థనందు జాబ్‌చేయుటకు యువతి, యువకులు కావలెను. అర్హత: 10th, ఇంటర్, ITI, డిగ్రీ. ఆకర్షణీయమైన జీతం, ఉచిత వసతి కలదు. ✆ 77024 84741.

ఉచిత శిక్షణ & ఉపాధి కేంద్రం: MEPMA ఆధ్వర్యంలో Tally, MS Office, Typing, PD కోర్సులలో ఉచిత శిక్షణ. బెంజిసర్కిల్, విజయవాడ. ✆ 0866 - 6666334, 73311 23828.

GVR అసోసియేట్స్ వారికి ఇంటర్/ డిగ్రీ చదివిన యువతులు కంప్యూటర్ ఆపరేటర్స్, టెలీకాలర్స్ & క్లర్కులుగా పనిచేయుటకు కావలెను. సంప్రదించండి: ✆ 70931 58518.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థకు: ★ ABM's (ఏదేని డిగ్రీ) ★ అకౌంటెంట్ (B.Com; Tally) మరియు DTP ఆపరేటర్స్ కావలెను. ✆ 72077 71855, 81213 20891.

సత్యనారాయణపురంలో ప్రముఖ మెడికల్ షాపులో పనిచేయుటకు అనుభవం ఉన్నా/ లేకున్నా 20 సంIIలోపు అభ్యర్థులు కావలెను. దగ్గరివారికి ప్రాధాన్యత. ✆ 98495 45218.

Leads Projectలో పనిచేయుటకు Project Manager కావలెను. Qly: MA Social Work. leadsidus@gmail.com ✆ 98487 64222.

Hyd 5 Star Hotelsలో ఫిలింస్టార్స్ ఫుడ్ సర్వీస్‌కై క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వII 18-30, రూం+మీల్స్ ఫ్రీ. జీII 12,000-14,500 ✆ 9705747453

మచిలీపట్నం బైపాస్‌రోడ్‌లోని కృష్ణవేణి I.T.I కాలేజీలో పనిచేయుటకు ఎలక్ట్రికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్ బిటెక్/ డిప్లొమో చదివిన & కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. భార్యాభర్తలకు ప్రాధాన్యత, వివాహము అయిన కారుడ్రైవరు కావలెను. కాలేజీలో ఉచిత వసతి కలదు. ✆ 92924 05409.

ప్రముఖ సెక్యూరిటీ సంస్థనందు విజయవాడ, వీరవల్లి, కొండపల్లి ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, గార్డులు కావలెను. 12 & 8 Hrs డ్యూటీ, ESI+PF ✆ 70936 04577, 96521 31199.

శ్రీరామ్ ఫైనాన్షియల్ ప్రోడక్ట్స్ సొల్యూషన్స్ ప్రై.లి. వారికి కృష్ణా జిల్లాలోని అన్ని మండలాలలో పనిచేయుటకు డెవలప్‌మెంట్ ఆఫీసర్లు కావలెను. అర్హత: అవసరంలేదు. వయస్సు: 30 సంIIలపైన, జీతం: 5 వేల నుండి 40 వేల వరకు + కమీషన్ + ఇన్సెంటివ్స్ + ఫారిన్ ట్రిప్స్ + గిఫ్ట్స్. పోస్టల్, LIC ఏజంట్లు, వ్యాపారస్థులు, గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగస్థులకు ప్రాధాన్యత. Walk in Today. ✆ 98498 24080, 98498 06334.

ప్రముఖ MNC నందు PartTime/ Fulltime అవకాశం కలదు. Age: 25+ Contact: 95024 56502, 99086 68912.

శ్రీరామ్ ఫైనాన్షియల్ ప్రోడక్ట్స్ సొల్యూషన్స్ ప్రై.లి., కైకలూరు బ్రాంచినందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఇంటర్ ఆపైన, వయస్సు: 35 సంIIలలోపు, జీతం: 10,000 + ఇన్సెంటివ్స్. శ్యామలాంబ గుడివీధి, గాంధీబొమ్మల సెంటర్, కైకలూరు. ✆ 98498 24080, 92925 09421.

ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలో ★ సేల్స్‌మేనేజర్ (F) కావలెను. అర్హత: డిగ్రీ. వ: 25 సంII ఆపైన, జీతం: 20-25 వేల వరకు. ఫిక్స్‌డ్. పార్ట్‌టైమ్ కూడా కలదు. ✆ 88861 46748, 90321 03338.

ప్రముఖ బ్యాంకులకు సంబంధించిన కలెక్షన్ చేయుటకు ★ టీమ్ లీడర్స్ ★ సిస్టమ్ నాలెడ్జి కలిగిన బ్యాక్ ఆఫీస్ ఎడ్మిన్ కావలెను. అనుభవంగల వారికి ప్రాధాన్యత. ✆ 90307 44999, 90321 34222.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి కృష్ణా జిల్లా జగ్గయ్యపేట, తిరువూరు, విజయవాడలలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా కావలెను. మైక్రో ఫైనాన్స్ రంగంలో అనుభవం గలవారికి ప్రాధాన్యత. ఉII 10 గంII 1 గంII లోపు సంప్రదించండి. లలితా ఫైనాన్స్ లింక్స్, # 27-18-15, పాత IOB ఎదురుగా నవరంగ్ థియేటర్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ. ✆ 96666 99716.

DRIVERS

విజయవాడలోని Air Port నందు పనిచేయుటకు టాక్సీ బాడ్జ్ & ట్రాన్స్‌పోర్టు లైసెన్స్‌తో అనుభవం గల డ్రైవర్లు కావలెను. వసతి కలదు. ✆ 0866 - 2554501.

TOURS & TRAVELS

CAR RENTALS

మీ ప్రయాణం ఏదైనా మీ సుఖమయ ప్రయాణానికి టొయోటా ఇన్నోవా (7 నంబర్స్) కొరకు 24 గంటలు కాల్ చేయండి. ✆ 8019328159.

నిత్యాన్నదానానికి విరాళం



సత్యనారాయణప్రసాదును సత్కరిస్తున్న అధికారులు

గొడుగుపేట, న్యూస్‌టుడే: విజయవాడ దుర్గామల్లేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి పట్టణంలోని భాస్కరపురానికి చెందిన విశ్రాంత అధ్యాపకుడు అట్లూరి సత్యనారాయణ ప్రసాదు వితరణ అందించారు. రూ. 1,11,116 చెక్కును దేవాలయ ఈవో సూర్యకుమారికి అందజేశారు. విరాళం అందించిన సత్యనారాయణను అధికారులు సత్కరించారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన జిల్లా జట్టు



బాలికల జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఒంగోలులో వచ్చే నెల ఒకటి నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సబ్ జూనియర్ (అండర్-15) బాలబాలికల సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపిక పోటీలను మంగళవారం పాయకాపురంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ఎంపికలు నిర్వహించారు. జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 160 మంది బాలబాలికలు హాజరయ్యారని ఆ సంఘం కార్యదర్శి కాకర్ల శ్రీనివాసరావు తెలిపారు. ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశామని పేర్కొన్నారు.

బాలికల జట్టు: ఆర్.నాగలక్ష్మి, కె.నలిని, సీహెచ్‌లావణ్య, పి. గౌతమి, కె.కనకదుర్గ, నీలిమ, సింధు, లిఖిత, నాగమాధురి, తనూజ, నవ్య, మౌనిక, సుప్రియ, స్వాతి, పద్మావతి, సాయి అన్విత

బాలుర జట్టు: కేవీవీఎన్‌వీప్రసాద్, ఎస్. స్నేహల్, జి.గోపీకృష్ణ, కె.నవీన్, ఎ.మనికంఠ, సీహెచ్‌వెంకట నరసయ్య, డి. యశ్వంత్‌కుమార్, కె.సుమంత్, సీహెచ్‌వినీత్‌కుమార్, టి. బాలరాజు, బి.నితీష్‌కుమార్, కె.భాస్కర్, పి.పాల్ దివ్యకాంత్, ఎంఎస్‌ఎన్‌ఎంసుబ్రహ్మణ్యం, జేఎల్‌కార్తీక్, కె.వసంతరావు



బాలుర జట్టు

జాతీయ గులాబీ ప్రదర్శనకు విస్తృత ఏర్పాట్లు

విజయవాడ నగరపాలక సంస్థ,న్యూస్‌టుడే: విజయవాడనగరపాలక సంస్థ, రోజ్‌సొసైటీ ఆఫ్ ఏపీ, రాష్ట్ర అర్బన్‌గ్రీనరీ బ్యూటిఫికేషన్ ఆధ్వర్యంలో డిసెంబరు 23 నుంచి 25వ తేదీ వరకు నగరంలో జరగనున్న 36వ ఆల్ ఇండియా రోజ్ కన్వెన్షన్, గులాబీ ప్రదర్శనకు విస్తృత ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ జె. నివాస్ ఆదేశించారు. సంబంధిత అధికారులతో కలిసి ఆయన అభ్యుదయ కాలనీతోపాటు, పలు పార్కు ప్రాంతాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రదర్శన జరుగుతున్నందున విదేశాల నుంచి కూడా ఎక్కువ మంది ప్రతినిధులు వచ్చే అవకాశం ఉందని అందుకు తగని విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

అతివేగంతో యువకుడి మృతి

★ మరో ఇద్దరికి తీవ్రగాయాలు

★ రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీ

★ ప్రమాదంతో కానుకొల్లులో విషాదం





మృతి చెందిన మురళి ★ ప్రమాద ప్రాంతంలో చెల్లాచెదురుగా పడిఉన్న వాహనాలు, రక్తపు మడుగు

కానుకొల్లు (మండవల్లి), న్యూస్‌టుడే: మండవల్లి మండలం కానుకొల్లులో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కానుకొల్లుకు చెందిన పరసా రాంబాబు సోమవారం అర్ధరాత్రి 11.30 గంటలకు ముదినేపల్లికి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. ముదినేపల్లి పరిధికి కూతవేటు దూరానికి వచ్చేసరికి కానుకొల్లుకు చెందిన గోపోతుల సింహాచలం, దువ్వాపు మురళీలు ద్విచక్రవాహనంపై అతివేగంతో ఎడమవైపు నుంచి కుడివైపునకు వచ్చి రాంబాబును ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనానికి వెనుకవైపు కూర్చున్న మురళి(22) తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సింహాచలానికి, రాంబాబుకు తలకు తీవ్రగాయాలయ్యాయి. వీరి పరిస్థితి విషమించడంతో విజయవాడ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రాంబాబు తండ్రి నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మురళీ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

మద్యం మత్తే కారణమా?

కొనుకొల్లు చోటుచేసుకున్న ప్రమాదానికి మద్యం మత్తే ప్రధాన కారణమని భావిస్తున్నారు. ప్రమాద సమయంలో గోపోతుల సింహాచలం, మురళిలు ముదినేపల్లిలో పూటుగా మద్యాన్ని తాగినట్లు సమాచారం. దీంతోనే ఎడమవైపు వెళ్లాల్సిన వారు కుడివైపునకు వచ్చి మరీ ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లు కనిపిస్తోంది. రోడ్డుకు పక్కనే ఉన్న మద్యం దుకాణాలు లోపలకు మార్చినా.. గొలుసు దుకాణాలు తొలగించినా.. రోజూ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను భారీగా నమోదు చేస్తున్నా.. మద్యం తాగి వాహనాలను నడిపి ప్రమాదాలకు కారణమవుతున్నారు.

భూగర్భ విద్యుత్తు కేబుల్‌పై పలుగుదెబ్బ

మహిళకు బలమైన గాయాలు



గాయపడ్డ సామ్రాజ్యం

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: సూర్యారావుపేట నక్కలరోడ్డులో వినాయకచవితి పందిరి లైటింగ్ వేసేందుకు గోతులు తవ్వుకుండా ప్రమాదం సంభవించింది. భూగర్భంలో ఉన్న విద్యుత్తు కేబుల్‌పై పలుగు దెబ్బ పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి దారిన వెళుతున్న మహిళకు గాయాలయ్యాయి. ఈ సంఘటన కారణంగా సూర్యారావుపేట నక్కలరోడ్డులో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. అగ్నిమాపక వాహనం హుటాహుటీన ఘటనాస్థలానికి చేరుకుంది. గాయపడ్డ మహిళను గవర్నర్‌పేటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. జగ్గయ్యపేటకు చెందిన కంది సామ్రాజ్యం మంగళవారం ఉదయం విజయవాడకు వచ్చారు. సూర్యారావుపేటలోని నక్కలరోడ్డులో నడిచి వెళుతున్నారు. అదే సమయంలో వినాయకచవితి పందిరి నిమిత్తం కొంత మంది కూలీలు గోతులు తవ్వుతున్నారు. ఈ క్రమంలో ఒక దంత వైద్యశాల ఎదురుగా రోడ్డు పక్కన గొయ్యి తవ్వేందుకు పలుగు దెబ్బ వేశారు. అయితే అక్కడే భూమిలో విద్యుత్తు కేబుల్ వెళుతోంది. పలుగు సరాసరి విద్యుత్తు కేబుల్‌కు తగలటంతో ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చి మంటలు రేగాయి. పక్కనే నడిచి వెళుతున్న సామ్రాజ్యం చీరకు నిప్పంటుంది. ఆమె మోకాలు, నడుం, చేతులకు కాలిన గాయాలయ్యాయి. ప్రధానమైన రహదారిపై ఈ సంఘటన జరగటంతో ఒక్కసారిగా అక్కడ గందరగోళం నెలకొంది. ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ లోగా కంట్రోల్‌రూంకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం వెళ్లటంతో వారు హుటాహుటీన అక్కడకు వచ్చారు. ట్రాఫిక్‌ను నియంత్రించారు. గాయపడ్డ మహిళను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న విద్యుత్తు అధికారులు హుటాహుటీన అక్కడకు విచ్చేశారు. విద్యుత్తు టౌన్ డీఈ మురళీమోహన్ అక్కడకు వచ్చి జరిగిన సంఘటనను పరిశీలించారు. భూగర్భంలో ఉన్న కేబుల్‌కు పలుగు దెబ్బ తగలటంతో ఈ సంఘటన జరిగిందని 'న్యూస్‌టుడే'కు తెలిపారు. సూర్యారావుపేట పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు.

24న యువజనోత్సవాలు

సత్యనారాయణపురం,(విజయవాడ): కృష్ణా జిల్లా యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈనెల24వ తేదీన ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రాంగణంలో విజయవాడ డివిజన్ స్థాయి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన సంక్షేమ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువజనోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో 15సంవత్సరాల వయసు నుంచి 29 సంవత్సరాల వయసులోపు వారు పాల్గొనవచ్చని తెలిపారు. కర్నాటకగాత్రం, హిందుస్థానీగాత్రం కూచిపూడి, భరతనాట్యం, కథక్ , మణిపురి, ఒడిస్సీ, వీణ, సితార్. తబల, మృదంగం, గిటార్, హార్మోనియం, జానపదగీతాలు(బృంద), జానపద నృత్యాలు (బృందం) తదితర అంశాలలో పోటీలుంటాలయన్నారు. ఆసక్తిగలవారు తమ పుట్టినతేదీ ధ్రువకీరణ పత్రం, ఆధార్, జిరాక్స్ ప్రతులు, 2 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో ఈనెల24వతేదీ ఉదయం 9గంటలకు ఘంటసాల సంగీత కళాశాలలో హాజరుకావాలని కోరారు.

నెయ్యి తయారీ కేంద్రంపై పోలీసుల ఆకస్మిక దాడి

★ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఇద్దరి అరెస్టు



పోలీసులు స్వాధీనం చేసుకున్న కల్తీనెయ్యి డబ్బాలు

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ), న్యూస్‌టుడే : నెయ్యి తయారీ కేంద్రంపై అజిత్‌సింగ్ నగర్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. అనుమతి లేకుండా నెయ్యి తయారీ చేయడమే కాకుండా, కల్తీ నెయ్యి తయారు చేస్తున్నట్లు గుర్తించారు. నెయ్యిని స్వాధీనం చేసుకోవడంతో ఇందుకు కారణమైన ఇద్దరు నిర్వాహకులను అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. న్యూరాజరాజేశ్వరిపేటలో లక్ష్మీ ఘీ పేరిట కొలుసు సుబ్రహ్మణ్యం(23), గొరిపర్తి శ్రీనివాసరావు(34)లు సంయుక్తంగా కలిసి నెయ్యి కేంద్రం నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రంలో కల్తీ నెయ్యి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సైలు నరేష్‌కుమార్, రామకృష్ణ తమ సిబ్బందితో సీఐ సత్యనారాయణ నేతృత్వంలో మంగళవారం దాడులు నిర్వహించారు. అప్పటికే నెయ్యి డబ్బాలు వరుసగా పేర్చి ఉండటం గమనించారు. అక్కడ పామాయిల్ కలిపి నెయ్యిని కల్తీ చేస్తున్నట్లు గుర్తించారు. సుమారు 100లీటర్ల కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. కేంద్రం నిర్వహణకు అనుమతి పత్రాలను నిర్వాహకులను కోరగా, వారి నుంచి సరైన సమాధానం రాలేదు. ఈ కేంద్రం నడిపేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లేదని విచారణలో వెల్లడైంది. దీంతో ఇద్దరు నిర్వాహకులను అరెస్టు చేశారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలను నడిపిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏడీసీపీ నాగరాజు హెచ్చరించారు. మంగళవారం ఉదయం మహాత్మాగాంధీ రోడ్డులోని కె.ఎస్.వ్యాస్ ట్రాఫిక్ కాంప్లెక్సులో మద్యం తాగి పోలీసులకు పట్టుబడిన 83 మంది వాహన చోదకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ముందుగా న్యూరో సైకాలజిస్ట్ డాక్టర్ పామర్తి కృష్ణదాసు మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ చేశారు. మద్యం తాగి వాహనాలు నడపటం వల్ల వచ్చే అనర్థాలను సచిత్రరూపంలో వివరించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించే అవకాశాలున్నాయని తెలిపారు. క్రిమినల్ కేసుల్లో శిక్ష పడితే ఉద్యోగాలు కోల్పోవటం, రెండు రోజులకు మించి జైలుశిక్ష పడితే సస్పెండ్ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీలు, సీఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో చిన్నారి మృతి



ఆర్ఎంవో అల్లాడ శ్రీనివాసరావుతో ఆవేదన చెప్పుకుంటున్న కుటుంబ సభ్యులు

భాస్కరపురం, న్యూస్‌టుడే: జిల్లా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా బాలుడికి సరైన చికిత్స అందకపోవడంతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పట్టణానికి చెందిన సురేష్, తేజస్థితప్రజ్ఞ దంపతులు. స్థితప్రజ్ఞకు నొప్పులు రావడంతో రెండు రోజుల క్రితం ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. సోమవారం ప్రసవం కాగా ఆమె మగబిడ్డకు జన్మనిచ్చారు. చిన్నారి అనారోగ్యంతో ఉండటంతో ఇంక్యుబేటర్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో అస్వస్థతకు గురవగా వైద్యం అందించే క్రమంలో మృతి చెందినట్లుగా వైద్యులు చెబుతున్నారు. దీనిపై చిన్నారి బంధువులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. వైద్యులను నిలదీసి సూపరింటెండెంట్ జయకుమార్ వద్దకు తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని విన్నవించారు. చిన్నారి మృతికి కారకులైన వారిపై నిజనిర్ధరణ కమిటీ వేసి దోషులుగా తేలితే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

బ్రాయిలర్ ధరలు



(కిలో /కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 88, రిటైల్ ధర - 103, చికెన్ విత్ స్కిన్ -144, చికెన్ స్కిన్‌లెస్ - 170 **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం ధర - 95, 103, 114 చికెన్ విత్ స్కిన్- 184, చికెన్ స్కిన్‌లెస్- 194

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

గులాబీ రంగు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు

ఆచార్య ఎన్.జి రంగా వర్సిటీ ఉపకులపతి దామోదరనాయుడు

గుంటూరు, న్యూస్‌టుడే: పత్తిలో కాయ తొలిచే గులాబీ రంగు పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి దామోదరనాయుడు సూచించారు. గుంటూరు లక్ష్మీపురంలోని కాటన్ అసోసియేషన్ హాలులో పత్తిలో గులాబీ రంగు పురుగు యాజమాన్యంపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పత్తి పరిశోధన శాస్త్రవేత్తలు ఈ సమావేశానికి హాజరై సలహాలు, సూచనలు అందజేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా గులాబీ రంగు పురుగు గురించి రైతుల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించామని దామోదరనాయుడు తెలిపారు. ఈ పురుగు ఉనికిపై పంట కాలంలో ప్రతి వారం రైతులకు సంక్షిప్త సందేశాలు అందజేసి చైతన్యం తీసుకువస్తామని వివరించారు. పత్తి పంట దగ్గరలో బెండ, తుత్తురబెండ వంటి కలుపు లేకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వెల్లడించారు.

చికిత్స పొందుతూ క్లీనర్ మృతి

తిరువూరు: ఇటీవల ప్రమాదవశాత్తు లారీపై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడిన క్లీనర్ చికిత్స పొందుతూ కన్నుమూశాడు. ఈనెల 12న కాకర్ల శివారు రామన్నపాలెంలోని కోళ్లఫారం వద్ద కోళ్లమేత లోడు దిగుమతి చేయటానికి నూజివీడు మండలం మీర్జాపురానికి చెందిన క్లీనర్ లంక ఆనందరావు లారీ ఎక్కి పట్టా తొలగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఉన్నత వైద్యం నిమిత్తం గన్నవరంలోని ఒక ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశాడు. మంగళవారం మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎస్సై సురేశ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జలకాలాట ఇదిగో బాట

కృష్ణాతీరం వేదికగా జలక్రీడల్లో శిక్షణ



శిక్షణ పొందుతున్న క్రీడాకారులు

భవానీపురం, న్యూస్‌టుడే

కృష్ణా నదీ తీరం జలక్రీడలకు వేదికవుతోంది. విద్యార్థులు, యువతకు జలక్రీడల్లో శిక్షణ ఇచ్చి పోటీలకు పంపించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వాస్తవానికి జల క్రీడలంటే తెలియని వారే ఎక్కువమంది ఉంటారు. ఆసక్తి ఉన్నా ప్రోత్సాహం లేక ఇన్నాళ్లు మరుగున పడినవారు ఎందరో. ఇప్పుడు విజయవాడ కేంద్రంగా జలక్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సిద్ధమైంది. కృష్ణానది వేదికగా యువతకు శిక్షణ ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

పోలీసులే క్రీడాకారులు...

ఇప్పటి వరకు జలక్రీడల్లో పోలీసు శాఖకు చెందిన వారే క్రీడాకారులుగా ఉన్నారు. వారే ఆయా విభాగాల్లో శిక్షణ పొంది రాష్ట్రం తరుపున జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటున్నారు. పోలీసు శాఖలోని కానిస్టేబుళ్లు రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏపీలో ఇప్పుడిప్పుడే సాధారణ యువతకు ఈ రంగంపై అవగాహన కల్పించే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. గతంలో హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్‌లో క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేవారు. రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ కేంద్రంగా శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రంగంలోని క్రీడాకారులు జల క్రీడలపై అవగాహన కల్పించేందుకు పున్నమిఘాట్ వేదికగా ప్రదర్శన ఇచ్చారు.



కెనోయింగ్: పడవపై ఒక మోకాలును మడిచి చేతులతో పడవను ముందుకు తీసుకుని వెళ్లటం. పెడల్స్(తెడ్డు) సాయంతో పడవ ముందుకు వెళ్తుంది. క్రీడాకారులు ఒక సారి తెడ్డును ఉపయోగిస్తే మూడు మీటర్లు పడవ ముందుకెళ్తుంది. 200 మీ, 500 మీ, వెయ్యి మీటర్ల విభాగాల్లో పోటీలు జరుగుతాయి. సింగిల్, డబుల్స్, నలుగురు కలిసి పోటీల్లో పాల్గొంటారు. తక్కువ సమయంలో లక్ష్యానికి చేరిన వారిని విజేతలుగా ఎంపిక చేస్తారు.



కయాకింగ్: క్రీడాకారులు పడవలో కూర్చుని పెడల్(తెడ్డు) సాయంతో పడవను ముందుకు నడపటం. ఒక సారి తెడ్డు ఉపయోగిస్తే పది మీటర్ల మేర పడవ ముందుకు వెళ్తుంది. 200 మీటర్లు, 500 మీటర్లు, వెయ్యి మీటర్ల విభాగంలో పోటీలు ఉంటాయి. సాధారణంగా వెయ్యి మీటర్ల మేర లక్ష్యాన్ని నాలుగు నిమిషాల్లో చేధిస్తారు.

రోయింగ్: పడవలో కూర్చున్న క్రీడాకారులు తెడ్డును వెనక్కి నెడుతూ పడవను వెనక్కి తీసుకుని వెళ్లాలి. తెడ్లు కూడా పడవకు అమర్చి ఉంటాయి.





సెయిలింగ్: తెరచాప కలిగిన పడవను ముందుకు తీసుకుని వెళ్లడం. గాలి శక్తిని ఉపయోగించి పడవను ముందుకు తీసుకు వెళ్లాలి. ఇవన్నీ ఒలంపిక్స్, జాతీయ, అంతర్జాతీయ జలక్రీడలుగా గుర్తింపు పొందాయి.

20 మంది చొప్పున అవకాశం : ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేస్తున్న వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ద్వారా కెనొయింగ్, కయాకింగ్, రోయింగ్, సెయిలింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఒక్కో విభాగంలో 20 మందిని ఎంపిక చేసి శిక్షణ ఇస్తారు. విద్యార్థులకు శిక్షణ, వసతి, భోజనం సదుపాయాలను కల్పించనున్నారు. ప్రతి రోజు నిర్ణీత వేళల్లో శిక్షణ ఇచ్చి పోటీల్లో పాల్గొనేలా తర్ఫీదు ఇస్తారు. కొన్ని రోజుల్లోనే అకాడమీ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ జలక్రీడలపై యూత్ సర్వీసెస్, స్పోర్ట్స్ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా దృష్టి సారించినట్లుగా క్రీడా అధికారులు చెబుతున్నారు.



చిన్నారులు నేర్చుకోవచ్చు



శిక్షణకు సిద్ధం

ఒకప్పుడు జలక్రీడల్లో క్రీడాకారుడిగా ఉన్న నేను ఇప్పుడు కోచ్‌గా శిక్షణ ఇస్తున్నాను. జాతీయ స్థాయిలో ఒక బంగారు పతకం, మూడు వెండి, 3 రజత పతకాలను సాధించాను. ఎనిమిది జాతీయ క్రీడల్లో పాల్గొన్నాను. ఏపీలో ఎక్కువ మంది ఈ క్రీడలపై అవగాహన లేదు. పాఠశాల, కళాశాల స్థాయి విద్యార్థులెవరికైనా ఆసక్తి ఉంటే శిక్షణ అందించేందుకు సిద్ధం. మన రాష్ట్రం తరపున పోటీ చేస్తున్న క్రీడాకారులకు కూడా శిక్షణ ఇస్తున్నాను. **– టి.నాగబాబు, శిక్షకుడు**

ఆసక్తితో వచ్చా



తిరుపతిలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాను. జల క్రీడలపై ఆసక్తితో ఈ రంగంలోకి వచ్చాను. గత ఏడాదిన్నరగా శిక్షణ పొందుతున్నాను. జాతీయ స్థాయిలో పోటీల్లోను రాష్ట్రం తరపున పాల్గొన్నాం. పూర్తి స్థాయిలో దృష్టి సారించి ఈ క్రీడల్లో రాష్ట్రానికి పతకాలు తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నా.

– నీలకంఠేశ్వర్, కానిస్టేబుల్, తిరుపతి



ఊహకు రూపం..

ప్రతి విద్యార్థిలో సృజనాత్మకత ఉంటుంది. దాన్ని వెలికి తీసి వెన్నుతట్టి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలరు. మనం నిత్యజీవితంలో వాడే ఎన్నోరకాల వస్తువులు ఎంతో మంది శాస్త్రవేత్తలు వారి జీవితాలను త్యాగం చేసి చేపట్టిన పరిశోధనలే కారణం. అలాంటి శాస్త్రవేత్తల స్ఫూర్తితో తన ఆకాంక్షలకు అనుగుణంగా పరిశోధనలు చేస్తూ పలు ప్రయోగాలు చేపట్టి ప్రముఖుల మన్ననలు అందుకుంటున్నాడు బందరు పట్టణానికి చెందిన గోపిశెట్టి సుశాంత్.

మానవ రహిత యుద్ధవాహనం తయారీ

ప్రశంసలు అందుకుంటున్న సుశాంత్

న్యూస్‌టుడే, గొడుగుపేట

చిన్నప్పటి నుంచే సుశాంత్ చదువులో ప్రతిభ కనబరిచేవాడు. ఇంటర్ అనంతరం గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగంలో బీటెక్ పూర్తి చేశాడు. చదువుతున్న సమయంలో అనేక ప్రయోగాలు రూపొందించడంతోపాటు పలు ప్రాంతాల్లో పత్ర సమర్పణలు ఇచ్చి ప్రత్యేకత చాటుకున్నాడు. దేశరక్షణలో జవాన్లు ప్రాణాలు కోల్పోకుండా యుద్ధం చేయలేమా అన్న ఆలోచన సుశాంత్‌ను ప్రయోగం చేపట్టేలా ప్రోత్సహించింది. ఆ దిశగా ఆలోచిస్తూ తనకున్న పరిజ్ఞానంతో మానవ రహిత యుద్ధ వాహనాన్ని (వైర్‌లెస్ అన్‌మాన్డ్ ఆర్మీ వెహికల్) రూపొందించి ప్రశంసలు అందుకున్నాడు. యుద్ధం చేయాలంటే యుద్ధభూమికి వెళ్లాల్సిన అవసరం లేదని తన ప్రయోగంతో చేసి చూపించాడు.

పలుచోట్ల పత్రసమర్పణ

వివిధ అంశాలపై తానుచేసిన పరిశోధనల ప్రత్యేకత తెలియజేస్తూ పత్ర సమర్పణ చేశారు. హైదరాబాద్ ఐఐటీ, బిట్స్, విజయవాడ కేఎల్‌యూ, వీఆర్ సిద్ధార్థ.. ఇలా పలు చోట్ల పత్ర సమర్పణలు చేసి ప్రశంసాపత్రాలతో పాటు ఇరవైకి పైగా బహుమతులు అందుకున్నారు. మరిన్ని పరిశోధనలు చేసి దేశానికి తనవంతు సాయం అందించాలన్నది తన ఆకాంక్ష అని సుశాంత్ తెలిపారు. చిన్న చిన్న విజయాల్ని కూడా అభినందించి మరిన్ని ప్రయోగాలు చేసేలా ప్రోత్సహించిన వైస్ ప్రిన్సిపల్ రవీంద్రబాబు, అధ్యాపకులు ప్రమీలారాణి, సుభాషిణి, హెచ్‌వోడీ కామరాజులకు కృతజ్ఞతలు తెలిపారు.

వాహనం ఎలా పనిచేస్తుందంటే..



రూపొందించిన మానవరహిత యుద్ధ వాహనం

కెమెరా, బ్యాటరీ, మోటార్, పలు ఎలక్ట్రానిక్ వస్తువులతో టీచెస్ టెక్నాలజీతో వాహనాన్ని రూపొందించాడు. ల్యాప్‌టాప్ సాయంతో దీన్ని కావాల్సిన ప్రాంతాలకు తిప్పుతూ సరిహద్దుల్లో విషయాలను తెలుసుకోవచ్చు. వాహనానికి అమర్చిన కెమెరా ద్వారా జిగ్‌బీ సాయంతో పరిసర ప్రాంతాలను పర్యవేక్షించవచ్చు. వాహనానికి నైట్‌విజన్ మైక్రోస్కోప్ ఏర్పాటు చేస్తే రాత్రి సమయాల్లో కూడా పర్యవేక్షించవచ్చు. సరిహద్దుల్లో తలెత్తుతున్న సమస్యలు, అక్కడి పరిస్థితులు నాలుగు కిలోమీటర్ల దూరంలో మనం ల్యాప్‌టాప్‌లో వీక్షించవచ్చు. అదే వాహనానికి గన్ అమర్చి శత్రువులను కూడా చంపవచ్చు. శత్రువులు బాంబులతో దాడిచేసినా, ల్యాండ్‌మైన్లు పేల్చినా ఎలాంటి ప్రాణనష్టం జరగదు. ఐవోటీ సాంకేతిక పరిజ్ఞానంతో మరింత అభివృద్ధి చేసి విస్తృతసేవలు పొందవచ్చని సుశాంత్ చెబుతున్నారు.

మృణ్మయాకారం... కరివదనం..



మట్టి గణపయ్యలను వినియోగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న యువత

ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం

చవితి అంటేనే అదో ఉత్సాహం. గణపయ్య విగ్రహాలు తయారు చేయడానికి చిన్నాపెద్దా ఉత్సాహం చూపుతారు. మన్నుతో చేసిన కరివదనుడు.. పర్యావరణహితం. చేలు, పొలం గట్లు, కాల్వ గట్లు నుంచి తెచ్చిన మట్టితో రూపొందించిన ఏకదంతుడి విగ్రహాలు తిరిగి నీటిలో కలపగానే కరిగిపోతాయి. దీనివల్ల పర్యావరణానికి ఎటువంటి విఘాతం కలుగదు. కొన్నేళ్లుగా ఇదే బాటలో నడుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.. యువత. జిల్లావ్యాప్తంగా మట్టి గణపయ్యలనే పూజిస్తున్న పలు నిర్వాహక కమిటీలు, విద్యార్థులను చూద్దాం..

ఆదర్శం మధిర రోడ్డు యువత

తిరువూరు, న్యూస్‌టుడే

తిరువూరు మధిర రోడ్డులో ప్రతిష్ఠించే గణనాథుని విగ్రహం ప్రతిఏటా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఐదేళ్లుగా ఇక్కడ మట్టితో తయారుచేసిన విగ్రహాన్ని ప్రతిష్ఠించి గణపతి నవరాత్రి ఉత్సవాలను కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా విగ్రహం ఎత్తు ఒక్కో అడుగు పెంచుతుండగా ఈ ఏడాది 15 అడుగుల ఎత్తున్న విగ్రహం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మూడు రోజులుగా కాలనీకి చెందిన శిల్పి మోదుగు ప్రసాద్ ఆధ్వర్యంలో పది మంది కార్మికులు రాత్రింబవళ్లు కష్టపడుతూ విగ్రహం తయారీలో నిమగ్నమయ్యారు. ఎలాంటి రసాయనాలు వినియోగించకుండా కేవలం వరిగడ్డి, వరి ఊక, తెల్లని వస్త్రం, సమీపంలోని చెరువు మట్టితో చక్కటి విగ్రహాన్ని తయారు చేస్తున్నారు. రంగవల్లులకు ఉపయోగించే రెండు, మూడు రకాల రంగులను మాత్రమే ప్రతిమకు రూపు వచ్చేందుకు వినియోగిస్తున్నారు. పూర్తిగా మట్టితో తయారైన గణనాథుడు తొమ్మిది రోజుల పాటు భక్తుల పూజలు అందుకోనున్నాడు.



తిరువూరులో చిన్నారులు తయారుచేసిన రెండడుగుల మట్టి విగ్రహం

రెండేళ్లుగా మట్టి విగ్రహంతోనే ఉత్సవాలు

పట్టణంలోని జగన్నాథపురం కాలనీ భక్తబృందం రెండేళ్లుగా మట్టి విగ్రహంతోనే గణపతి ఉత్సవాలను నిర్వహిస్తోంది. స్థాని శిల్పశాల శిల్పులకు ఆర్డర్ ఇచ్చి తాము ఎంపిక చేసిన రూపంలో విగ్రహాలను తయారు చేయించి వినియోగిస్తున్నారు.

మేము సైతం అంటున్న చిన్నారులు

ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జన్మభూమి రోడ్డు కాలనీకి చెందిన చిన్నారులు రెండేళ్లుగా సమీపంలోని చెరువు నుంచి తెచ్చిన మట్టితో రెండు, నుంచి మూడు అడుగుల విగ్రహాలను ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ ఏడాది విగ్రహాల తయారీలో తలమునకలై ఉన్నారు. చవితి పర్వదినం సందర్భంగా తమ విద్యాసంస్థ, కాలనీలో మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠిస్తామని విద్యార్థులు చెబుతున్నారు.

పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా...



గుడిలో ఏర్పాటుచేసిన మట్టివిగ్రహం (పాతచిత్రం)

న్యూస్‌టుడే – గొడుగుపేట

మచిలీపట్నంలోని ఈడేపల్లి వినాయకుని గుడి ఆవరణలో ఏర్పాటు చేసే ఉత్సవ పందిరిలో నాలుగేళ్లుగా మట్టి వినాయక విగ్రహాన్ని నిలబెడుతూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లలో మట్టి ప్రతిమలకు పూజలు చేసి, వారి పొలాల్లో నిమజ్జనం చేస్తుంటారు. అలా చేయడం వల్ల పంటలు బాగా పండుతాయని విశ్వసిస్తారు. పట్టణాల్లో మాత్రం ఒకరితో ఒకరు పోటీపడుతూ రసాయనాలు వినియోగించిన రంగురంగుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. వాటివల్ల కలిగే నష్టాలను ప్రభుత్వంతోపాటు పలుసంస్థలు వివరించడంతో చైతన్యవంతులైన ఈడేపల్లి గణపతి కమిటీ సభ్యులు మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ఇకపై కూడా మట్టి విగ్రహాన్నే వినియోగిస్తామని సభ్యుడు వెంకట రామాంజనేయులు తెలిపారు. పట్టణంలో పోలీసు శాఖ ఏర్పాటు చేసిన ఉత్సవ పందిరిలోనూ మట్టి విగ్రహాన్ని నిలిపి పూజలు చేస్తుంటారు. ఈసారి మట్టి వినాయక విగ్రహాల సంఖ్య మరింత పెరిగేలా అంతా కృషి చేయాలని పర్యావరణహితులు కోరుతున్నారు.

ఇంటింటా ఉచితంగా పంపిణీ

న్యూస్‌టుడే – గంపలగూడెం

పర్యావరణ పరిరక్షణలో గంపలగూడెం విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు భాగస్వాములవుతున్నారు. ఏటా గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా మట్టి విగ్రహాలను తయారు చేసి ఇంటింటా ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. విద్యాలయ కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్లు ప్రోత్సాహంతో మట్టి విగ్రహాలు వినియోగించాలని ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నారు. సమీప చెరువు నుంచి బంక మన్ను తీసుకువచ్చి విద్యాలయ ఆవరణలో వినాయక చవితి పండుగకు మూడు రోజుల ముందు నుంచే మట్టి విగ్రహాలను తయారు చేస్తారు. నాలుగేళ్ల నుంచి ఇలా తయారు చేసిన విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



గంపలగూడెం విజ్ఞాన్ విద్యాలయంలో మట్టి గణపతి విగ్రహాలు తయారు చేస్తున్న విద్యార్థులు



మల్లేశ్వరంలో మృత్తికా గణపతికే పూజలు

న్యూస్‌టుడే - మల్లేశ్వరం (బంటుమిల్లి) : మల్లేశ్వరంలో నిర్వహించే వినాయక చతుర్థి ఉత్సవాల్లో మూడేళ్లుగా మట్టి వినాయకుడికే భక్తులు పూజలు చేస్తున్నారు. గ్రామానికి చెందిన జూలూరి సంపత్ మట్టి విగ్రహాన్ని సమకూరుస్తున్నారు. తరకటూరులో విగ్రహాన్ని తయారు చేయించి తీసుకువస్తున్నట్లు సంపత్ తెలిపారు. గంగానది నుంచి కొంత మట్టిని తీసుకువచ్చి స్థానిక మట్టిలో కలిపి తయారు చేస్తుంటారని చెప్పారు.

రసాయన రహితం... పర్యావరణ హితం



గంపలగూడెం మండలం తోటమూల విశిష్ట కళాశాలలో పూజలందుకుంటున్న మట్టి గణపతి విగ్రహం (దాచిన చిత్రం)

న్యూస్‌టుడే – పెదకొమిర (గంపలగూడెం)

గంపలగూడెం మండలం పెదకొమిర శివారు తోటమూలలోని విశిష్ట జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కోసం ఏటా మట్టి గణపతి విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్నారు. నాలుగేళ్లుగా కళాశాల కరస్పాండెంట్ వై.శ్రీనివాసరావు వితరణతో ఆరు అడుగుల ఎత్తులో ఉండే మట్టి గణపతిని ఏర్పాటు చేస్తున్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహం కావడంతో సమీప కట్లేరులో నిమజ్జనం చేసినపుడు తేలికగా కరిగిపోతుందని విద్యార్థులు చెబుతున్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను వాడొద్దని ప్రచారం చేస్తామంటున్నారు.

మట్టి విగ్రహాలకు పూజలు చేస్తాం

నవరాత్రోత్సవాల్లో మట్టి గణపతి ప్రతిమలకే పూజలు చేస్తాం. రంగులతో తయారు చేసిన విగ్రహాల్లో ఉండే రసాయనాలు పర్యావరణానికి ప్రమాదమని తెలుసు. నిమజ్జన సమయంలో నీటి కాలుష్యం కారణంగా మానవుల మనుగడకే ప్రమాదం. అందుకే కళాశాలలో మట్టి విగ్రహం ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నాం. మాగృహాల్లో కూడా మట్టితో తయారు చేసిన విగ్రహాలకే పూజలు చేస్తున్నాం. మట్టి విగ్రహాలు వినియోగించాలని ప్రచారం చేస్తాం.

- ఎన్.నాగలక్ష్మి, జి.ప్రియాంక, పి.ఎస్.ప్రియాంక, విశిష్ట కళాశాల, తోటమూల





అక్కడికెళితే... ఆహ్లాదమే..

న్యూస్‌టుడే–పోర్టురోడ్డు

ఆకట్టుకుంటున్న అడీనియం మొక్కలు

ఆ ఇంటి ఆవరణలోకి అడుగుపెట్టగానే అందమైన పూల మొక్కలు. స్వాగతం పలుకుతాయి. ఇంకాస్త ముందుకెళ్లి మెట్లమీదుగా డాబా మీదకు వెళితే చాలు అరుదైన ఎడారి జాతి మొక్కలు (అడీనియం) అక్కడ కొలువై ఉంటాయి. విదేశాల్లో మాత్రమే లభ్యమయ్యే ఈ మొక్కలు కనువిందు చేస్తున్నాయి.

ఇటీవల కాలంలో మచిలీపట్నంలో మొక్కల పెంపకంపై ఆసక్తి చూపుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. 42వ వార్డు కౌన్సిలర్ ధనికొండ నాగమల్లేశ్వరి అదే కోవలోకి వస్తారు. పూలమొక్కలు, అరుదైన అడీనియం మొక్కలు పెంచడం ఆమెకు చాలా ఇష్టం. అందుకే తన ఇంటి ఆవరణలో అడీనియం మొక్కలను అధికసంఖ్యలో పెంచుతున్నారు. ఎటు చూసినా అవే కనిపిస్తాయి. ఆసియా ఖండంలోని థాయ్‌ల్యాండ్, ఆఫ్రికా ఖండంలోని దక్షిణాఫ్రికా దేశాల్లో అడీనియం మొక్కలు ఎక్కువగా లభ్యమవుతాయి. ఇటీవల కాలంలో ఆయా దేశాల నుంచి కడియం నర్సరీ వారు ఎక్కువగా ఈ మొక్కలను తీసుకువస్తున్నారు. నాగమల్లేశ్వరి కూడా కడియం నుంచి ఈ మొక్కలను తెప్పించి పెంచుతున్నారు. సహజంగా ఇవి ఎడారి మొక్కలు కావడంతో ఉదయం సాయంత్రం నీరు పోసి పెంచేంత అవసరం ఉండదు. దీంతో వీటి పోషణ మామూలు మొక్కల కంటే కూడా సులభతరంగానే ఉంటుంది. మూడు నాలుగురోజులకో సారి నీరు పోస్తే సరిపోతుంది. సుమారు 350 మొక్కల వరకు చిన్న కుండీల్లో పెంచుతున్నారు. ఈ మొక్కలు ఎక్కువకాలం బతుకుతాయి. వీటితో పాటు కాక్టస్ మొక్కలు కూడా ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.



ముచ్చటగొలుపుతున్న అడీనియం పూలు

ఎన్నో ఏళ్లుగా సంరక్షిస్తున్నా: నాగమల్లేశ్వరి

నాకు చిన్ననాటి నుంచి మొక్కలు పెంచడమంటే చాలా ఇష్టం. అందుకే మా ఇంట్లో రకరకాల పూలమొక్కలు ఉంటాయి. అడీనియం మొక్కలను దాదాపు 10 సంవత్సరాల నుంచి పెంచుతున్నా. ఇటీవల సరదాగా అడీనియం విత్తనాలను కుండీల్లో చల్లిస్తే మొక్కలు వచ్చాయి. ముమ్ముందు మరిన్ని అరుదైన మొక్కలను పెంచాలనేది నా కోరిక.

పదోతరగతి

సాంఘికశాస్త్రం

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. $8^{\circ}4' – 37^{\circ}6'$ ఉత్తర అక్షాంశాలు, $68^{\circ}7' – 97^{\circ}25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.

ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?


జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.

ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.

జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
   1) SBI 2) World Bank 3) Muthoot Finance 4) Government of India 5) SEBI
2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
   1) 23 July 2) 31 July 3) 1 August 4) 13 July 5) 28 July
3. The RBI sold the SGB to buyers through .....
   1) banks 2) designated Post Offices 3) recognized Stock Exchanges 4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above
4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
   1) Individuals 2) HUFs 3) Trusts 4) Universities and Charitable Institutions 5) All of above
5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
   1) 3 grams 2) 8 grams 3) 10 grams 4) 1 gram 5) 12 grams
6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
   1) 5th year 2) 1st year 3) 4th year 4) 2nd year 5) 3rd year
7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
   1) 100 gms 2) 1000 gms 3) 4000 gms 4) 2000 gms 5) 250 gms
8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
   1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs 4) 40 kgs 5) 30 kgs
9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
   1) Bonds are eligible for conversion into DEMAT form
   2) Bonds will be tradable on stock exchanges
   3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
   4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
   5) KYC (Know Your Customer) compulsory to buy
10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
    1) 2.50 % per annum 2) 1.50 % per annum 3) 8.50 % per annum 4) 4.50 % per annum 5) 7.50 % per annum
11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
    1) LIBOR-to-value 2) linked-to-value 3) liability-to-value 4) loan-to-value 5) locker rent-to-value
12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
    1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%
13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
    1)Average Net Bank Credit
    2)Adjusted Net Batch Credit
    3) Adjusted Nil Bank Credit
    4) Adjusted Net Bank Credit
    5) Allotment Net Bank Credit
14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
    1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%
15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
    1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%
16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
    1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%
17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
    1) 7.5% 2) 10.5% 3) 6.8% 4) 8.2% 5)10.5%
18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
    1) 1 June 2016 2) 26 February 2016 3) 1 February 2014 4) 21 December 2015 5) 27 November 2014
19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
    1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%
20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
    1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%
21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
    1) Rs.1,000 crore 2) Rs.5,000 crore 3) Rs.500 crore 4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ఉద్యోగాలు Jobs



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

✦ ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
✦ వ్యవధి: ఏడాది.
✦ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
✦ అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
✦ స్టయిపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
✦ ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
✦ ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
✦ అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేదీ: ***31 ఆగస్టు***
వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటీస్ - 80, టెక్నీషియన్ అప్రెంటీస్ - 59)
✦ అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
✦ ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
✦ చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

✦ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***
✦ వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 32.
✦ రిజిస్ట్రార్ - 1.
✦ సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
✦ సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
✦ జూనియర్ ఇంజినీర్ - 3. ✦ స్టాఫ్ నర్స్ - 4
✦ జూనియర్ టెక్నీషియన్ - 12.
✦ జూనియర్ అసిస్టెంట్ - 10.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..
www.eenadupratibha.net

ముఖ్యమైన తేదీలు

★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: *31* ఆగస్టు
★ ఇస్రోలో అప్రెంటీస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: *2* సెప్టెంబరు
★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: *15* సెప్టెంబరు
★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: *4* సెప్టెంబరు

ప్రతిభ

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 15116
✦ జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
✦ పట్వారీ - 140
✦ లీగల్ అసిస్టెంట్ - 13
✦ స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
✦ ప్రైమరీ టీచర్ - 4366
✦ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
✦ అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
✦ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
✦ డ్రాయింగ్ టీచర్ - 295
✦ డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
✦ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
✦ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్సెస్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
✦ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
✦ మ్యూజిక్ టీచర్ - 46
✦ దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
✦ ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

✦ చివరి తేదీ: ***15 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
✦ అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
✦ వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
✦ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
✦ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
✦ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
✦ ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
✦ ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 12 సెప్టెంబరు
✦ చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

✦ వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 16
✦ టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

✦ సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
✦ ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ చివరి తేదీ: ***31 ఆగస్టు***
వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: 36
✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రిబిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీజీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
✦ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ చివరి తేదీ: ***6 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి).
అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి.
లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.
✦ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**
✦ **హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
✦ ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ***29 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
✦ విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
✦ అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
✦ వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

✦ చివరి తేదీ: ***4 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **dme.ap.nic.in**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

✦ సీట్ల సంఖ్య: 23.
✦ అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✦ పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
✦ పరీక్ష తేదీ: 18 సెప్టెంబరు

✦ చివరి తేదీ: 31 ఆగస్టు
వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

తనిఖీలు... అధికారులకు అక్షింతలు

❖ వివిధ శాఖల పనితీరుపై సమీక్ష ❖ నందమూరులో ఆర్డీవో పల్లెనిద్ర

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలం నందమూరు పంచాయతీలో మంగళవారం రాత్రి మచిలీపట్నం ఆర్డీవో పి.సాయిబాబు పల్లెనిద్ర చేశారు. గ్రామంలోని సహకార సంఘ కల్యాణ మంటపంలో ఇతర అధికారులతోపాటు ఆర్డీవో నిద్ర చేశారు. జడ్పీ ఇన్‌ఛార్జి సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణతోపాటు మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. రాత్రి 7 గంటల ప్రాంతంలో ఆ గ్రామంలోని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఆర్డీవో తనిఖీ చేశారు. జోరుగా వర్షం కురుస్తున్నప్పటికీ తనిఖీలు కొనసాగాయి. ముందుగా జడ్పీ హైస్కూలును సందర్శించి పరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తంచేశారు. మీ ఇంటిని కూడా ఇలానే ఉంచుతారా అంటూ ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించారు. వెంటనే పరిశుభ్రతకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలో భవన నిర్మాణం నిలిచిపోవటానికి కారణాలను తెలుసుకొని సంబంధిత అధికారులపై మండిపడ్డారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.


జడ్పీ హైస్కూలులో పల్లెనిద్రలో ఆర్డీవో, ఇతర అధికారులు

అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్ల నాణ్యతను పరిశీలించి అక్కడి రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆతర్వాత హౌసింగ్ శాఖ పనితీరుపై సమీక్షించారు. పురోగతిలో ఉన్న ఎన్టీఆర్ గృహాలు, ప్రస్తుత పరిస్థితిపై ఆశాఖ ఏఈని ప్రశ్నించారు. అనంతరం రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఉపాధి హామీ పథకం అమలు జరుగుతున్న తీరును సమీక్షించారు. మండల సమాఖ్య కార్యాలయానికి దాత స్థలాన్నిచ్చినా ఇప్పటి వరకు నిర్మాణాన్ని ప్రారంభించకపోవటాన్ని ప్రశ్నించారు. చివరిగా ఆ గ్రామంలోని బీసీ సంక్షేమ బాలుర (కళాశాల) వసతిగృహాన్ని తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. చివరిగా సహకార సంఘ కల్యాణ మంటపంలో 23 శాఖల అధికారులతో పథకాల అమలుపై సమీక్షించారు. తహసీల్దారు ఎంవీ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో కేవీఎస్ నారాయణ, సర్పంచి పరసా రాంబాబు, ఆర్‌ఐ కూనపరెడ్డి అనిల్‌తోపాటు డివిజనల్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. రాత్రి 11.30 గంటల ప్రాంతంలో అధికారులు నిద్రకు ఉపక్రమించారు.

రాయితీ రుణాల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాయితీపై అందించే రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు ఎంపీపీ వలవల సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు చినపాండ్రాక ఎస్‌బీఐ, మధ్యాహ్నం ఆంధ్రా బ్యాంకు బంటుమిల్లి పరిధిలో అభ్యర్థులకు ముఖాముఖి నిర్వహిస్తామన్నారు. గురువారం ఉదయం 10 గంటలకు కృత్తివెన్ను ఇండియన్ బ్యాంకు, మధ్యాహ్నం లక్ష్మీపురం సప్తగిరి గ్రామీణ బ్యాంకు పరిధిలోని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

అధికారులపై ఎమ్మెల్యే మండిపాటు


కాగిత వెంకట్రావు

పెడన, న్యూస్‌టుడే: పురపాలికలో అధికారుల పనితీరు ఏమీ బాగాలేదని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు మండిపడ్డారు. మంగళవారం పెడనలోని తన కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌తోపాటు ఇతర విభాగాల అధికారులతో సమావేశమై ఇటీవల జరిగిన పరిణామాలపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వ హౌసింగ్ ఫర్ ఆల్ పథకానికి పెడన పురపాలిక ఎంపిక కాకపోవడానికి కమిషనర్ నుంచి వివరణ తీసుకొన్నారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పథకం పెడనకు మంజూరు కాలేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రానికి పంపించి ఉంటే మంజూరయ్యేదని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

విలువైన జీవితం.. గాడితప్పితే అంధకారం

న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులకు జడ్జి హితబోధ


సదస్సులో ప్రసంగిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి

పెడన, న్యూస్‌టుడే: విద్యార్థి జీవితం విలువైందని, ఆ దశలో కాలాన్ని సద్వినియోగం చేసుకొంటే జీవితంలో లక్ష్యాలను అలవోకగా సాధిస్తారని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జూనియర్ సివిల్ జడ్జి పీఆర్ రాజీవ్ అన్నారు. మంగళవారం స్థానిక విజయానంద డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కల్పించుకొంటే సమాజంలో తెలివిగా జీవించటం సాధ్యపడుతుందన్నారు. మోటారు వెహికల్ చట్టం, ర్యాగింగ్, ఆడపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై నమోదయ్యే కేసులు, శిక్షలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడపటం చట్టరీత్యా నేరమని చెప్పారు. ప్రమాదాలకు గురైతే కోర్టుల ఎదుట హాజరుకావాల్సి వస్తుందన్నారు. న్యాయవాది చీలి ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకు పాలన

కంకటావ (గూడూరు గ్రామీణం: ప్రజల ఇంటి ముంగిటకే పాలన అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు అన్నారు. మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామంతోపాటు జక్కంచర్లలో గ్రామసభలు నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు, సర్పంచి గోళ్ల శేషుకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు వాకా అమ్మాజి, పీఏసీఎస్ అధ్యక్షుడు తోట పోతురాజు, వాకా శ్రీనివాసరావు, తహసీల్దారు రోజా పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

రాళ్లరేవు (కృత్తివెన్ను గ్రామీణం), న్యూస్‌టుడే: రాళ్లరేవు జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయని, పూర్వ ఎంఈవో రమావత్తు కమల, తెలుగు ఉపాధ్యాయుడు కొప్పాడి శ్రీనివాసరావు, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు మారగాని ఏసుబాబు, హిందీ పండితుడు పి.ఎస్.ఎ.భానుప్రకాష్‌లను ప్రధానోపాధ్యాయుడు కొక్కిలగడ్డ వెంకట్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొప్పినీడి సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

11 దరఖాస్తులు

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలం నందిగామ, దిరిశివెల్లిలో మంగళవారం అధికారులు మీ ఇంటికి మీభూమి నిర్వహించారు. మొత్తం 11 మంది రైతులు తమ భూమి రికార్డుల్లో తప్పుల సవరణకు దరఖాస్తు చేశారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి దేవాదాయశాఖ భూముల రికార్డులను పరిశీలించారు. తహసీల్దారు ఎంవీ సత్యనారాయణ, సర్పంచులు పామర్తి జయలక్ష్మి, ప్రసాద్, ఆర్‌ఐ అనిల్, వీఆర్వో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. బుధవారం పెనుమల్లి, నేలకొండపల్లి గ్రామాల్లో సదస్సులు నిర్వహించనున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర

గూడూరు (గూడూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతోపాటు ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు అన్నారు. గ్రామంలో సోమవారం రాత్రి పలువురు అధికారులతో కలిసి పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అర్హులంతా వినియోగించుకోవాలని కోరారు. డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామి, మండల ప్రత్యేకాధికారి శరత్‌బాబు, ఎంపీడీవో పద్మతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీరు, డ్రెయినేజీ వ్యవస్థ, పింఛన్లు, గ్యాస్ కనెక్షన్ల పంపిణీ తదితర అంశాలపై ప్రత్యేకాధికారి సమీక్షించారు. సర్పంచి పెదపూడి ఈశ్వరరావు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సహాయ ఫౌండేషన్ కార్యాలయం ప్రారంభం.

పెడన, న్యూస్‌టుడే: పెడనలో మంగళవారం చిరంజీవి సహాయ ఫౌండేషన్ కార్యాలయాన్ని సంస్థ అధ్యక్షుడు దొండపాటి చక్రధర్ స్థానిక 14వ వార్డు మసీదు రహదారిలో ప్రారంభించారు. రెండేళ్లుగా సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న స్వచ్ఛంద సేవలను మరింత విస్తృతపర్చాలన్న లక్ష్యంగా కార్యాలయాన్ని ప్రారంభించామని ఆయన చెప్పారు. సంస్థ ఉపాధ్యక్షుడు యన్నం ఈశ్వర్, నలమాటి వంశీ, ఆరీఫ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

జీవన ఎరువులతో ప్రయోజనాలు

నేలలో ఉన్న పోషకాలను మొక్కలకు అందించేందుకు దోహదపడే వాటిని జీవన ఎరువులు అంటారని కొత్తచెరువు వ్యవసాయ అధికారి సతీష్‌బాబు తెలిపారు.

జీవన ఎరువుల్లో నేలకు, పంటలకు మేలు చేసే కోట్లాది సూక్ష్మజీవులు ఉంటాయి. ఈ సహజ ఎరువులను ఉపయోగించడం సులువు. కాలుష్యం ఉండదు. పంటకు, భూమికి ఎలాంటి హాని కలిగించవు. సేంద్రియ ఎరువుల కొరత, రసాయన ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్న పరిస్థితుల్లో జీవన ఎరువుల ప్రాధాన్యం రోజు రోజుకు పెరుగుతోంది. జీవన ఎరువుల వాడకంతో నేలలో సూక్ష్మజీవుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతాయి. దీంతో నేల ఆరోగ్యం, పంట దిగుబడి, నాణ్యత అధికమవుతాయి.



జీవన ఎరువులు – రకాలు: జీవన ఎరువులు రెండు రకాలు. నత్రజనిని స్థిరీకరించేవి. భాస్వరాన్ని మొక్కలకు అందుబాటులోకి తెచ్చేవి. రైజోబియం, అజటోబాక్టరు, అజోస్పైరిల్లం, అసిటోబాక్టరు, ఆల్గే, అజొల్లాలు నత్రజనిని అందించే వాటిలో ప్రధానమైనవి. వీటిని వరి, వేరుసెనగ, పప్పుజాతి పంటల్లో ఉపయోగించడం వల్ల 30శాతం రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చు. భాస్వరాన్ని అందించడానికి ఫాస్ఫోబాక్టీరియా, మైకోరైజా జీవన ఎరువులు పనిచేస్తాయి. మైకోరైజా రకాలు నేలలో స్థిరంగా ఉండే భాస్వరాన్ని మొక్కల వేర్లకు అందిస్తాయి. సూక్ష్మజీవులు, శిలీంద్రాలు భాస్వరాన్ని కరిగించి, మొక్కలకు ఈ పోషకాన్ని అందుబాటులోకి తీసుకువస్తాయి. జీవన ఎరువులను అన్ని రకాల నేలలకు ఉపయోగించవచ్చు.

పంట నాణ్యత, రుచి కూడా పెరుగుతుంది. నత్రజని, భాస్వరం జీవన ఎరువుల వినియోగంతో అధిక ప్రయోజనం ఉంటుంది. నీలి ఆకుపచ్చనాచు నాలుగు కిలోలు, 100 కిలోల అజొల్లాను ఎకరా వరి పొలంలో నేరుగా వెదజల్లాలి. ఇవి చేలో వృద్ధి చెంది, పంటకు అవసరమైన నత్రజనిని అందిస్తాయి. రైజోబియం, అజటోబాక్టరు, అజోస్పైరిల్లం, అసిటోబాక్టరు కల్చరును విత్తనశుద్ధికి, సేంద్రియ ఎరువులో కలుపుకుని దుక్కిలో వెదజల్లాలి. భాస్వరపు జీవన ఎరువులైన ఫాస్ఫోబాక్టీరియా, మైకోరైజాలను రెండు కిలోల చొప్పున పశువుల ఎరువులో కలిపి చల్లితే మొక్కకు అవసరమైనపుడు, భాస్వరం అంది రోగకారకాల ప్రవేశాన్ని నిరోధిస్తుంది.

జీవన ఎరువుల ఉపయోగంలో జాగ్రత్తలు: జీవన ఎరువులను వేడి, వెలుతురు ఉన్న ప్రదేశాల్లో కాకుండా చల్లని ప్రదేశాల్లో ఉంచాలి. రసాయక ఎరువులు, పురుగు మందులతో కలిపి వాడకూడదు. విత్తనశుద్ధి చేయాలనుకుంటే.. మొదట శిలీంద్ర నాశనులతో శుద్ధిచేసిన 24 గంటల తరువాత విత్తనానికి జీవన ఎరువులను పట్టించాలి. జీవన ఎరువుల ప్యాకెట్లపై ముద్రించిన గడువు లోపు వాటిని వినియోగించాలి. గడువు దాటిని జీవన ఎరువులను ఉపయోగించకూడదు.

– న్యూస్‌టుడే, కొత్తచెరువు

సీతాఫలం సాగు వివరాలు

సీతాఫలం ప్రధానంగా ఉష్ణమండల పంట. ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. పుష్పించే దశలో పొడి వాతావరణం, కాయ ఏర్పడే దశలో అధిక తేమ, 50-75 సెం.మీ. వర్షపాతం సీతాఫలం పంటకు అనుకూలం. చౌడు, క్షార గుణం కలిగిన నేలల్లో మినహా అన్ని రకాల నేలల్లోనూ సాగు చేయవచ్చు. మురుగునీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు సైతం సీతాఫలం సాగుకు అనుకూలం.

మొక్కలు నాటే విధానం: 60×60×60 సెంటీమీటర్ల పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రాముల ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కొమ్మల కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి. అడ్డదిడ్డంగా ఉన్న కొమ్మలను కత్తిరించాలి.

★ మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. నీరు తక్కువైతే కాయలు గట్టిగా మారి త్వరగా పండుబారతాయి. బెట్టలో మొక్కల మొదళ్లలో వరిపొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

★ కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రాములు నత్రజని, 125 గ్రాములు భాస్వరం, 125 గ్రాములు పొటాష్ వేసుకోవచ్చు.





ఆకట్టుకున్న వివిధ రకాల నృత్య ప్రదర్శనలు

ఘల్లు.. ఘల్లు.. నృత్యాల జల్లు!




గిరిజన వేషధారణలో చిన్నారులు



విజయవాడ: ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవం సందర్భంగా నగరంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో మంగళవారం జరిగిన జానపద ప్రదర్శనలు తెలుగు సంస్కృతిని ప్రతిబింబించాయి. తొలుత రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు ప్రత్యేక వేషధారణతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కర్నాటి లక్ష్మీనర్సయ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. పది కళా బృందాల నుంచి సుమారు 110 మంది కళాకారులు పాల్గొన్నారు. వీరితో పాటు 170 మంది పాఠశాల విద్యార్థులు, ఇతర ఔత్సాహికులు పాల్గొన్నారు. వీరు చేసిన కావడి, కరగం బోనాల్, జడ కోలాటం తదితర జానపద నృత్యాలతో కళాకారులు హోరెత్తించారు.

☛ చూసే వాళ్లు.. కళాకారులే..

అధికారుల నిర్లక్ష్యం, ప్రచార లోపంతో ఎంతో ఆశగా తమ కళలను ప్రదర్శించడానికి వచ్చిన కళాకారులకు నిరాశ ఎదురైంది. కళాకారులతో పాటు, విజయవాడ, సమీప ప్రాంతాల నుంచి ప్రదర్శనలు ఇవ్వడానికి వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు మినహా ఎవ్వరూ రాలేదు. దీంతో ప్రేక్షకులు కూడా కళాకారులే అయ్యారు. ఈ విషయమై సంబంధిత నిర్వాహణ అధికారిని 'ఈనాడు' వివరణ అడగ్గా ఈ కార్యక్రమం హడావుడిగా చేయాల్సి వచ్చిందని చెప్పడం గమనార్హం.

మీ ప్రతిభను బంధించేశా..



పదం కలుపుతూ.. కదం తొక్కుతూ..



27న జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్, జిల్లా జట్ల ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27న కలిదిండి జడ్పీహెచ్ స్కూల్‌లో జిల్లా సబ్ జూనియర్ (అండర్-16) బాలబాలికల ఛాంపియన్ షిప్‌తో పాటు జిల్లా జట్లను ఎంపిక చేస్తామని ఆ సంఘం కార్యదర్శి వైవీబీవీప్రసాద్ తెలిపారు. జనవరి 2, 2002 తర్వాత జన్మించిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు వయసు ధ్రువీకరణ, ఆధార్ కార్డు నకలు కాపీతో ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు పాఠశాల మైదానంలో హాజరుకావాలని, వివరాలకు 8519837709 నంబరులో సంప్రదించాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రాల భవనాలకు సొంత స్థలాలు: కలెక్టరు

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలను నిర్మిస్తున్న క్రమంలో, వీటికి సొంత స్థలాలు సమకూరేలా చూడాలని రెవెన్యూ అధికారులను కలెక్టరు బి.లక్ష్మీకాంతం ఆదేశించారు. నగరంలోని తమ విడిది కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 3,812 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వీటిల్లో 1090 కేంద్రాలకు సొంత స్థలాలు లేవన్నారు. వీటికి స్థలాలను సమకూర్చాలని ఆర్డీఓలు, తహసిల్దార్లను ఆదేశించారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి దాతల సహకారం తీసుకోవాలని కోరారు. అన్న అమృత హస్తం, రక్తహీనత నివారణ తదితరాలపై సమీక్షించారు. సమావేశంలో డీఆర్వో వేణుగోపాల్‌రెడ్డి, విజయవాడ ఆర్డీఓ ఎస్.హరీష్, డీపీఓ ఆనందబాబు, ఐసీడీఎస్ పీడీ కె.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టరు లక్ష్మీకాంతం

చనుమోలు పైవంతెన వద్ద ముంపు సమస్యకు పరిష్కారం

నగరంలోని పాల కర్మాగారం సమీపంలోని చనుమోలు వెంకట్రావు పైవంతెన ప్రాంతం తరచూ ముంపునకు గురిఅవుతున్న క్రమంలో సమస్యకు పరిష్కార మార్గంగా మురుగు నీటి కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని నగర పాలక సంస్థ అధికారులను కలెక్టరు ఆదేశించారు. చనుమోలు వంతెన వద్ద మురుగు కాల్వ నిర్మాణం, సర్వీసు రోడ్డు విస్తరణపై నగరంలోని తమ విడిది కార్యాలయంలో కలెక్టరు సమావేశాన్ని నిర్వహించారు. బుడమేరు వరద, అధిక వర్షాల వల్ల ముంపు సమస్య ఏర్పడుతుందన్నారు. సమావేశంలో వీఎంసీ కమిషనరు జె.నివాస్ తదితరులు పాల్గొన్నారు.

మీకోసం అర్జీల పరిష్కారంలో ప్రథమ స్థానం

మీకోసం కార్యక్రమంలో దాఖలవుతున్న అర్జీల పరిష్కారంలో రాష్ట్రంలో కృష్ణా జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నట్టు కలెక్టరు తెలిపారు. 12,21,279 అర్జీలు రాగా, వీటిలో 12,14,665 అర్జీలను (99.47 శాతం) పరిష్కరించడం ద్వారా ప్రథమ స్థానంలో ఉన్నట్టు పేర్కొన్నారు. పరిష్కార వేదికలో వచ్చిన 7,300 అర్జీల్లో 5,300 పరిష్కరించినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చిన 11 అర్జీల్లో 10 పరిష్కరించామని, ఏపీ సీఎం కనెక్టవిటీ గ్రీవెన్‌సెల్‌లో 183 అర్జీలకు 109 అర్జీలను (60 శాతం) పరిష్కరించి, మొదటి స్థానంలో ఉన్నట్లు వివరించారు.

జవహర్ విజ్ఞాన కేంద్రంలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మాచవరం (సీతారాంపురం): మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జేకేసీ)లో శిక్షణ పొందేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఈ నెల 26వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి తెలిపారు. శిక్షణలో అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు అవసరమైన అర్థమెటిక్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్, తదితర అంశాల్లో శిక్షణ ఇస్తామన్నారు. జేకేసీలో శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రభుత్వ గుర్తింపు పత్రం ప్రదానం చేయనున్నట్లు, కళాశాలలో నిర్వహించే క్యాంపస్ డ్రైవ్‌లకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తామన్నారు. ఏదైనా కళాశాలలో డిగ్రీ, పీజీ చదువుతున్నవారు, పూర్తి చేసిన వారు శిక్షణకు అర్హులన్నారు. శిక్షణా కాలం మూడు నెలల పాటు ఉంటుందన్నారు. ప్రవేశ రుసుం రూ.550లు. ఎస్.సీ., ఎస్.టీ అభ్యర్థులకు రూ.50లు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. తరగతులు ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలోని జేకేసీ కార్యాలయంలో దరఖాస్తులు పొందవచ్చన్నారు.

హాయ్! బుజ్జీ!!

అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Protection = రక్షణ
- మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!



టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?
బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!


- జి. వెంకట రమణ, తూర్పునాయుడుపాలెం

టీచర్: రామూ! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?
రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- పి. నారాయణ, అనంతపురం



2034లో మీ దగ్గరా చూడొచ్చు!



◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶ సరే కిట్టూ. బైబై మరి!

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు ☐☐
2. Beatలో తిను ☐☐☐
3. Teamలో తేనీరు ☐☐☐
4. Stageలో వయసు ☐☐☐
5. Priceలో మంచు ☐☐☐
6. Partలో కళ ☐☐☐
7. Phoneలో ఒకటి ☐☐☐
8. Earthలో చెవి ☐☐☐

- ఎస్. మణెమ్మ, కాజీపేట

పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చుక్కలు కలపండి



చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- జి. రమేష్, పెనుబర్తి

జవాబులు: బొమ్మలో ఉన్నవి: Xantus, Xerus, Xray, Xiphias, X ray fish చిలిపి ప్రశ్న: ఒక్కటి ఉంటుంది ప్రశ్నలోనే సమాధానం: 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

X ☐☐☐☐☐ / ☐☐☐☐ / ☐☐☐ / ☐☐☐☐☐☐ / ☐☐☐☐☐☐☐

కిలిమంజారో అధిరోహకుడికి మంత్రి అభినందన



ఉపేంద్రను సన్మానిస్తున్న మంత్రి రవీంద్ర

కోనేరు సెంటరు, న్యూస్‌టుడే: దక్షిణాఫ్రికాలోని కిలిమంజారోను అధిరోహించిన ఉపేంద్రను క్రీడాశాఖ మంత్రి కొల్లు రవీంద్ర అభినందించారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం ఇసుకరాళ్లపల్లి గ్రామానికి చెందిన డి.ఉపేంద్ర ఈనెల 15వ తేదీన 4,995 అడుగుల ఎత్తు ఉండే కిలిమంజారోను అధిరోహించి మన జాతీయ జెండాను ఎగురవేసిన విషయం తెలిసిందే. ఉపేంద్ర మంగళవారం మంత్రిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలవగా, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటూ ఆశీస్సులు అందజేశారు. మచిలీపట్నం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బాబాప్రసాద్, తదితరులు అభినందించారు.

భర్త కోసం భార్య పోరాటం.. అత్తింటి ఎదుట ధర్నా

కేఎల్‌రావునగర్(చిట్టినగర్), న్యూస్‌టుడే: తొలి చూపులోనే ప్రేమలో పడ్డారు. ఒకరిని ఒకరు అర్థం చేసుకున్నారు. ప్రేమ పెళ్లి వరకు వెళ్లింది. పెద్దల దృష్టికి తీసుకెళ్లగా ఇద్దరికీ పెళ్లి చేశారు. ఏడేళ్ల పాటు అన్యోన్యంగా గడిపారు. కొద్ది కాలంగా వారిద్దరి మధ్య పొరపొచ్చాలు ఏర్పడ్డాయి. భర్తపై భార్యకు అనుమానం వచ్చింది. ఆ అనుమానం నిజమైంది. ఆ కాపురంలో చిచ్చు మొదలైంది. కాపురానికి వస్తే చంపేస్తానంటూ భర్త హెచ్చరించాడు. విడాకులు కావాలని కోర్టు నోటీసు పంపాడు. అవాక్కైన భార్య గత్యంతరం లేక అత్తింటి ముందే ధర్నాకు దిగింది. తనకు భర్త కావాలని కోరుతోంది. వివరాల్లోకి వెళితే.. విజయవాడ వన్ టౌన్ పాలఫ్యాక్టరీ సమీపంలోని లంబాడీపేట అడ్డరోడ్డు అంబటి సముద్రాలవీధికి చెందిన దేవత్ అశోక్, నాగరాణి ప్రేమించి ఏడేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నారు. పెళ్లి చేసుకునే నాటికి నాగరాణి మైనర్. ఎనిమిదో తరగతి చదువుతోంది. వివాహం అనంతరం అత్త, బావ, తోటి కోడలుతో కలిసి ఉన్నారు. అశోక్ చిట్టినగర్ విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో మీటరు రీడింగ్ తీసే ఉద్యోగం చేస్తున్నాడు. వివాహమై ఏడేళ్లు గడిచినా వారికి సంతానం కలగలేదు. దీంతో చక్కగా సాగుతున్న వారి కాపురంలో చిచ్చురగిలింది. మీటరు రీడింగ్ తీస్తున్న సమయంలో అశోక్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఇంటికి సక్రమంగా రాకపోవడం, తరచూ చరవాణిలో ఆమెతో మాట్లాడటంతో భార్యకు అనుమానం వచ్చింది. ఆ అనుమానం నిజమైంది. ఫలితంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. చివరకు అశోక్ ఆత్మహత్య చేసుకునే వరకు వెళ్లాడు. భార్యను కాపురానికి తీసుకురాకుండా వదిలేశాడు. 3 నెలలుగా నాగరాణి పుట్టింటిలోనే ఉంది. ఇటీవల ఆమెకు విడాకుల నోటీసు పంపాడు. అవాక్కైన భార్య కుల పంచాయితీ పెట్టించింది. తన భర్త తనకు కావాలని కోరింది. తాను చావమన్నా.. చస్తాను కానీ భార్యను మాత్రం కాపురానికి తీసుకువెళ్లనని కుల పెద్దలతో అశోక్ స్పష్టం చేశాడు. చేసేది లేక నాగరాణి మంగళవారం ఉదయం స్థానికులు, బంధువుల సహకారంతో అత్తింటి ఎదుట ధర్నాకు దిగింది. తనను కాపురానికి తీసుకు వెళ్లే వరకు కదిలేది లేదని భీష్మించింది. స్థానిక కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ ఆమె మద్దతు తెలిపారు. విషయం తెలుసుకున్న టూటౌన్ సీఐ దుర్గారావు ఇరువర్గాలను కూర్చొపెట్టి మాట్లాడారు. అశోక్ మాత్రం కాపురానికి ససేమిరా అన్నాడు. కార్పొరేటర్ తీవ్రంగా మందలించినా అతని తీరు మార్చుకోలేదు. ఆలోచించుకొని రెండు రోజుల్లో నిర్ణయం చెప్పాలని అవకాశం ఇచ్చారు.

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	12:30	బుధవారం మినహా
విశాఖపట్నం	18:40	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	8:25	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	20:00	ప్రతి రోజు
ఢిల్లీ	9:05	ప్రతి రోజు
ఢిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

దుర్గగుడి విశేషాలు



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువజామున 4 గంటల నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

★ మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్రనామార్చన పూజలు చేస్తారు. ఒకటో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీసమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్లకు శాంతి కళ్యాణం నిర్వహిస్తారు.

★ దుర్గగుడి అంతరాలయంలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 4.30 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు 102 బంగారు పుష్పాలతో రుత్వికులు స్వర్ణ పుష్పపూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.2,516 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

ఆక్రమణ, దౌర్జన్యం కేసులో ఒకరి అరెస్టు

విజయవాడ నగరపాలక సంస్థ,న్యూస్‌టుడే: నగరంలోని 7వ డివిజన్ పరిధిలోని మొగల్రాజపురం కొండప్రాంతంలోని స్థలాల ఆక్రమణ, స్థానికులపై దౌర్జన్యం చేసిన కేసులో విద్యాసాగర్ అనే వ్యక్తి మాచవరం పోలీసులు మంగళవారం సాయంత్రం అరెస్టుచేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొరగంటి నాగమణి,ఆమె భర్త చంద్రమౌళీకుమార్‌లు మొగల్రాజపురం కొండప్రాంతంలో 100 చదరపు గజాల స్థలాన్ని ఇటీవల చదునుచేసుకుని ప్రస్తుతం ఇల్లు నిర్మించుకుంటున్నారు. ఈ విషయం తెలిసి కార్పొరేటర్ భర్త తన అనుచరుడైన విద్యాసాగర్‌ను వారి వద్దకు పంపారు. తమకు రూ.2 లక్షలు ఇవ్వాల్సిందిగా విద్యాసాగర్ డిమాండ్ చేశాడు. అందుకు వారు నిరాకరించడంతో మరికొందరిని తీసుకెళ్లి వారిని తీవ్రంగా దుర్భాషలాడారు. ఆపై ఆయాస్థలం తనదేనంటూ కొత్తగా నిర్మిస్తున్న ఇంట్లోంచి వారిని బయటకు ఈడ్చుకొచ్చి బ్లేడుతో నాగమణిని గాయపర్చారు. ఆపై తమ స్థలంలో ఎలా కడతారంటూ ఇంటిని కూల్చేశారు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. వారు విచారించి విద్యాసాగర్‌ను అరెస్టు చేశారు. ఈ ఘటనలో కార్పొరేటర్ భర్తపై కూడా ఉన్నట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు లోతుగా విచారణ సాగిస్తున్నారు. కేసు నుంచి తప్పించుకునేందుకు అతను ఓ ప్రజాప్రతినిధిని ఆశ్రయించారని, ఫలితంగానే పోలీసులు అరెస్టు చేయలేదనే విమర్శలు వస్తున్నాయి.

ధార్మిక, విజ్ఞాన పరీక్షల విజేతలకు బహుమతుల ప్రదానం



ప్రశంసా పత్రాలతో విజేతలు

కృష్ణలంక, న్యూస్‌టుడే: తితిదే, హిందూ ధర్మ ప్రచార పరిషత్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ధార్మిక, విజ్ఞాన పరీక్షల విజేతలకు సోమవారం బహుమతులను ప్రదానం చేశారు. సంస్థల ఆధ్వర్యంలో ఏటా 6, 7, 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు ధర్మపరిచయ, ధర్మప్రవేశికల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈఏడాది నిర్వహించిన పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా సుమారు 30వేల మంది హాజరయ్యారన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ధర్మ పరిచయ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో జి.అలేఖ్య, ఫరీదా బేగమ్, గాయత్రిలు నిలవగా, ధర్మప్రవేశిక విభాగంలో నిఖితారెడ్డి, పవన్‌కల్యాణ్, యశస్వినిలు నిలిచినట్లు చెప్పారు. విజేతలకు మంగళవారం విజయవాడలోని తితిదే కల్యాణమండపంలో నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులను అందజేశారు. యూత్ కోఆర్డినేటర్ ఎస్.శివాజీ, సీవీకే ప్రసాద్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమాఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్‌పెప్పర్‌ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్‌పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, సా.4:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00)
★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ.2:00, రా.7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ.2:30, రా.09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ముద్దుగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడో చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

SVBC – **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV – **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః. 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

Zee తెలుగు – **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

maa – **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI – **ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: గోలీమార్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

HBO – ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, మధ్యాహ్నం: 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, సాయంత్రం: 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, రాత్రి: 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

12 గంటలు.. 606 కేసులు

- జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు
- అవగాహన పెంపొందించేలా చర్యలు: ఎస్పీ త్రిపాఠి


సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: పోలీస్ పరంగా ఎటువంటి చర్యలు చేపట్టినా.. అంతిమంగా అవి ప్రజల్లో చట్టాల పట్ల మరింత అవగాహన కల్పించడానికేనని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. తమ ప్రాణాలను పణంగా పెట్టడమే కాకుండా ఇతరుల ప్రాణాలను బలిగొనేలా వ్యవహరించే వాహన చోదకుల తీరును అరికట్టేందుకు ఆయన జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలకు ఆదేశించారు. దీంతో సోమవారం సాయంత్రం 5గంటల నుంచి మంగళవారం ఉదయం 5 గంటల వరకూ విస్తృత తనిఖీలు నిర్వహించిన అధికారులు, సిబ్బంది కేవలం 12 గంటల వ్యవధిలో 606 కేసులు నమోదు చేశారు. మోటారు వాహన చట్టంలోని నిబంధనల మేరకు అధిక బరువుతో వెళ్తున్న కేసులు 116, అధిక వేగంగా వెళ్తున్నవారిపై 4, ముగ్గురు వెళుతుండగా 35, సరైన ధ్రువీకరణ పత్రాలు లేనివి 48, శిరస్త్రాణం లేకుండా వాహనం నడుపుతున్న వారిపై 72, సీటు బెల్టు ధరించనివారిపై 13, ఇతరత్రా నిబంధనలు అతిక్రమించిన 241 మందిపై కేసులు నమోదు చేసి వారి నుంచి రూ.86,400 జరిమానాగా వసూలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 77 మందిపై కేసులు నమోదు చేసి మంగళవారం కోర్టులో హాజరుపర్చగా వారికి రూ.88,000 జరిమానాగా విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 12 మందికి ఒక్కొక్కరికి రూ.2,000 జరిమానాతో పాటు ఏడు రోజుల జైలు శిక్షను న్యాయమూర్తి విధించారు. గత సంవత్సరం ఇదే రోజు వాహన తనిఖీల రూపంలో కేవలం 10 కేసులు నమోదవ్వగా రూ.3,400 జరిమానాగా వసూలయ్యింది. చట్టాల పట్ల ప్రజలు పూర్తి అవగాహన కల్పించుకుని పాటిస్తే రహదారి ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని ఎస్పీ అన్నారు. వాహనదారులను ఆ దిశగా అప్రమత్తం చేయాలన్న లక్ష్యంతోనే తనిఖీలు కొనసాగిస్తున్నామని ఎస్పీ తెలిపారు.


తనిఖీలు నిర్వహిస్తున్న బందరు రూరల్ ఎస్సై మధుసూదనరావు

శిలాతోరణం!





విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయం అభివృద్ధి పనుల్లో భాగంగా అర్జునవీధికి అటుఇటుగా శిలా తోరణాన్ని కడుతున్నారు. అనుమతి తీసుకోకుండా పురావస్తు శాఖకు చెందిన అక్కన్న మాదన్న గుహల ముందు నుంచి నిర్మాణాన్ని చేపట్టారు. దీంతో ఆ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం ఉన్నతాధికారుల వరకు వెళ్లింది. స్పందించిన దుర్గగుడి అధికారులు గుహల ముందు నిర్మించిన కట్టడాన్ని తొలగించి వేశారు. ముందస్తు ప్రణాళిక లేకుండా పనులు చేపట్టడం వల్ల దుర్గమ్మ సొమ్ము వృధా అయిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

\- ఈనాడు, విజయవాడ

జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు విస్తృతం: కలెక్టరు


రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్‌పర్సన్ ఛటర్జీ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులతో సమావేశమైన కలెక్టరు లక్ష్మీకాంతం

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను విస్తృత పరచి, యువతకు చేయూత నిచ్చేలా కార్యక్రమాలను చేపట్టినట్లు కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్‌పర్సన్ రేచల్ ఛటర్జీ (విశ్రాంత ఐఏఎస్), ప్రధాన కార్యదర్శి ఎస్.బాలసుబ్రహ్మణ్యం (విశ్రాంత ఐఏఎస్) తదితరులతో నగరంలోని తమ విడిది కార్యాలయంలో మంగళవారం కలెక్టరు సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యూత్ రెడ్ క్రాస్, జూనియరు రెడ్ క్రాస్‌లను బలోపేతం చేసే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. అన్ని కళాశాలల్లో జూనియరు రెడ్ క్రాస్ సంస్థలు పని చేసేలా కళాశాలల యాజమాన్యాలకు ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ కార్యాలయానికి కావాల్సిన స్థలం మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకును బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టరు తెలిపారు. ఛటర్జీ మాట్లాడుతూ సంస్థ కార్యాలయానికి స్థలం మంజూరు చేయడానికి హామీ ఇచ్చిన కలెక్టరును అభినందించారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యువత వృత్తి నైపుణ్యాలు పెంపొందించే విధంగా సంస్థ ద్వారా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా హోం నర్సింగు, కంప్యూటరుపై ప్రతి ఒక్కరికీ నైపుణ్యం ఉండేలా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు డాక్టరు ఎ.శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టరు ఇళ్లా రవి, విజయవాడ ఆర్డీఓ ఎస్.హరీష్, తహసిల్దార్ ఆర్.శివరావు తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి సన్నిధిలో లక్ష్మీపార్థసారథి


స్థానిక నేతలతో లక్ష్మీపార్థసారథి భాస్కర్

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : అమరావతి అభివృద్ధి సంస్థ సీఎండీ లక్ష్మీపార్థసారథి భాస్కర్ మంగళవారం హనుమాన్‌జంక్షన్ అభయాంజనేయస్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ప్రముఖులు చలసాని ఆంజనేయులు, వేగిరెడ్డి పాపారావు, కొల్లి వెంకట్రావు, కట్టా వాసు తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. సీఆర్డీఏ ముఖద్వారం వద్ద ఉన్న అభయాంజనేయస్వామి ఆశీస్సులు నూతన రాజధాని అమరావతికి ఉంటాయని ఆమె ఆకాంక్షించారు. జంక్షన్‌లో రహదారి మధ్య ఎల్ఈడీ విద్యుద్దీపాలు, హరితహారం ఏర్పాటు చేయాలని చలసాని తదితరులు ఆమెకు విజ్ఞప్తి చేశారు. సీఆర్డీఏలో భాగమైన హనుమాన్‌జంక్షన్ అభివృద్ధికి తగిన ప్రయత్నాలు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

తాటిపట్టెలే ఆదరువు.. కాలుజారితే బేజారు

ప్రతిపాదనలకే పరిమితమైన చప్టా నిర్మాణం

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు పట్టణ శివారు జగన్నాధపురం కాలనీ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు వెళ్లే విద్యార్థులు మార్గమధ్యంలోని ఎన్ఎస్‌పీ కాలువపై తాత్కాలికంగా ఏర్పాటు చేసిన తాటిపట్టెలపై నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. కాలువలో నీరు ప్రవహించే సమయంలో ఉపాధ్యాయులు దగ్గరుండి విద్యార్థులను కాలువ దాటించాల్సిన దుస్థితి నెలకుంది. ప్రమాదవశాత్తు ఏమాత్రం కాలుజారినా విద్యార్థులు మాత్రం ఆరడుగుల లోతులో ఉన్న కాలువలో పడిపోవాల్సి ఉంటుంది. నిత్యం ప్రమాదపుటంచున చిన్నారులు రాకపోకలు సాగిస్తుండటంతో ఉపాధ్యాయులు దినదిన గండంగా కాలం వెళ్లదీస్తున్నారు. ఉపయోగం లేని పనులకు రూ.కోట్లు గుమ్మరిస్తున్న ప్రజాప్రతినిధులు ఏళ్ల తరబడి విద్యార్థులు పడుతున్న అవస్థలకు మోక్షం కల్పించటాన్ని విస్మరించారు. ఇక్కడ చప్టా నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తామని ఇచ్చిన హామీలు కాలువ నీటిలో కొట్టుకుపోయాయి. ఫలితంగా అంచనాలు రూపొందించిన చప్టా నిర్మాణం కాస్తా కాగితాల్లో ప్రతిపాదనలకే పరిమితమైంది. ఇప్పటికైనా వాగ్దానాన్ని నిలబెట్టుకుని సమస్య పరిష్కరించాలని పిల్లలు చేతులెత్తి వేడుకుంటున్నారు.


తాటిపట్టెల మార్గంలో పెరిగిన తుప్పలను తొలగిస్తున్న ఉపాధ్యాయుడు